ప్రజాశక్తి

మంగళవారం 23 సెప్టెంబర్ 2025   8 పేజీలు

ఎన్‌టిఆర్   కృష్ణా

దసరా మహోత్సవాలు ప్రారంభం

తొలి రోజు 51,480 మంది సందర్శకులు రాక

శ్రీ కనక దర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను సందర్శకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. తొలి రోజున 51,480 మంది దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. దర్శనానికి సరాసరిన 35 నిమిషాల సమయం పట్టింది. చిన్నారులు తప్పిపోకుండా 3,441 ట్యాగ్‌లు చిన్నపిల్లలకు వేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం నిర్వహించారు. 14,844 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. దాదాపు 4 వేలమంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, సిపి ఎస్.వి.రాజశేఖరబాబు, విఎంసి కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర, జెసి ఎస్.ఇలక్కియ, ఆర్‌డిఓ కావూరి చైతన్య తదితరులు వివిధ ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించారు. అన్న ప్రసాద కేంద్రం, వైద్య శిబిరాలను తనిఖీ చేశారు. దసరా ఉత్సవాల్లో తొలిరోజు సాయంత్రానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల రూపంలో సుమారు రూ.22.72 లక్షల ఆదాయం వచ్చింది.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఉత్సవాలను ప్రారంభిస్తున్న వెంకయ్యనాయుడు

క్రాకర్ షో, హెలీ రైడ్

ఘనంగా విజయవాడ ఉత్సవ్ ప్రారంభం

ఘంటసాల కళాశాలలో నృత్య ప్రదర్శనలు

సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో 'ఒకే నగరం – ఒకటే సంబరం' అనే నినాదంతో చేపట్టిన విజయవాడ ఉత్సవ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలను పున్నమి ఘాట్లో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రారంభించారు.

(పూర్తి వివరాలులో పలి పేజీల్లో)

పర్యాటకంపై నిర్లక్ష్యం !

వార్త 2లో

వ్యవసాయ విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్. కే ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల కళాశాల నుంచి విచ్చేసినటువంటి విద్యార్థులకు మొదటి రోజున ఓరియంటేషన్ శిక్షణను కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త డాక్టర్ ఎం రవి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం రవి కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం 17 వారాల పాటు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు దత్తత గ్రామాలలో వ్యవసాయ కళాశాల, బాపట్ల చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామాలలో నివసించి రైతులతో మమేకమై వారి యొక్క స్థితిగతులు, రైతులు వ్యవసాయంలో పాటించే సాంకేతికత, నీటి మరియు ఎరువుల యాజమాన్య పద్ధతులు, పంటల సరళి, గ్రామాల స్థితిగతులపై అవగాహన, పరిశోధన క్షేత్రాల్లో జరిగే వివిధ రకాల పరిశీలనను గురించి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం ఇన్చార్జ్ అయినటువంటి డాక్టర్. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన రైతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, తెలుసుకోవచ్చునని విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు మరియు విద్యార్థులు నేరుగా రైతులు అవలంబిస్తున్న పంటలు వాటిలో పాటిస్తున్న యాజమాన్య పద్ధతులు గురించి తెలుసుకొని ఆ పద్ధతులకు అణువుగా ఉన్నటువంటి సాంకేతిక పద్ధతులను అందించవచ్చునని తెలిపారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ ప్రదర్శన క్షేత్రాలైనటువంటి గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, వరి విత్తనోత్పత్తి, క్షేత్రం అజొల్ల తయారీ, పుట్టగొడుగుల పెంపకం, షెడ్ నెట్ వంటి వాటి మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వివిధ విభాగాల శాస్త్రవేత్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ లక్ష్మీ కళ మరియు 22 మంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల కోసం ఎదురుచూపు

సచివాలయాల చుట్టూ వద్దులు ప్రదక్షిణలు

ప్రజాశక్తి - వీరులపాడు : సామాజిక ఎన్టీఆర్ పెన్షన్స్ భాగంగా వద్దులు వితంతులు లకు నెలకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్ పేదలకు వారి అవసరాలకు ఉపయోగపడుతుంది వీరంతా ప్రతినెల 1వ తేదీ వచ్చే పెన్షన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 15 నెలల నుండి కొత్త పెన్షన్ మంజూరు చేయలేదు . దీంతో మండలంలోని వేలాదిమంది వద్దులు వితంతులు వికలాంగులు పెన్షన్ అందక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటయ్యాక కొత్త పింఛన్ల కోసం వితంతులు, వద్దులు, వికలాంగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అక్టోబర్లో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని పాలకులు ప్రకటన చేస్తున్నారు. వారి ప్రకటన కాగితాలకే పరిమితం అని లబ్ధిదారులు వాపోతున్నారు. విజయదశమి కైనా పండగ ఖర్చులకి పెన్షన్ మంజూరు అయితే వారి అవసరాల కొంత ఉపయోగం ఉంటుందని పేదలు భావిస్తున్నారు.ఈ ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు తీసుకోవడానికి కూడా ముందుకు రాకపోవడంతో అక్టోబర్ నెలలో కూడా పెన్షన్లు మంజూరు కావని లబ్ధిదారులు వాపోతున్నారు. వద్దులు భర్త చనిపోయిన వారు సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్ మంజూరు కాలేదని ఆవేద వ్యక్తం చేస్తున్నారు భర్త చనిపోతే ఆ కుటుంబంలో భార్యకు పెన్షన్ అందజేస్తున్నారు కానీ కొత్త వారికి పెన్షన్ మంజూరు కావడం లేదు

50 ఏళ్లకే పెన్షన్ హామీ గాలికి

గత ఎన్నికల్లో బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ మంజూరు చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన హామీ గాలికి వదిలేసినట్టు అని బీసీ వర్గాలు బహటంగానే విమర్శిస్తున్నారు . బీసీలకు సమ న్యాయం చేస్తామని హామీ ఎటు పోయిందని ఆ వర్గాల వారు అడుగుతున్నారు కొత్త పెన్షన్లు లేవు 50 ఏళ్లకి పెన్షన్ ఆడబిడ్డ నిధి.నిరుద్యోగ భతి.తదితర రకాల ఫండ్స్ ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా కూటమి పాలకులు స్పందించి వద్దులు వితంతులకు వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని మండల ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు

కంచికచర్లలో దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం కంచికచర్ల మండలం లో ఘనంగా ప్రారంభించారు. స్థానిక వసంత కాలనీలో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహానికి బాలా త్రిపుర సుందరి గా అలంకారించారు.పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో పందిళ్ళు వేసి దేవతా విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. మహాలక్ష్మి దేవాలయం, శివసాయి క్షేత్రం, కన్యకా పరమేశ్వరి ఆలయం, తదితర దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి. దేవతా విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఎంతో వైభవోపేతముగా ప్రారంభించారు. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బాల వీర మణికంఠ అమ్మవారికి అర్చనాది కైంకర్యములు నిర్వహించినారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కే సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్ తెలిపారు. వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో దేవీ నవరాత్రులు పురస్కరించుకొని సోమవారం మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారిని జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్సీపి కన్వీనర్ తన్నీరు నాగేశ్వరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, బూడిద నరసింహారావు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి రూప్లనాయక్, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని మద్దిరాల లక్ష్మీకాంతమ్మ భర్త: మద్దిరాల వెంకటేశ్వరరావు, వయస్సు: 38 సం॥, నివాసం: రాజుపేట గ్రామం, తిరువూరు మండలం, యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి : కృష్ణడి, తిరువూరు సబుడి, తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయితీ ఇలాకా, రాజుపేట రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటి, నా పుర్వార్జితమైనటువంటి, నా తండ్రి గారి మరణానంతరము నేను నా సోదరీమణులు మూవాణిగా పంచుకోగా నా వాటాకు రాబడినటువంటి ఆ తదాది నేటి వరకు శాంతియుత అవిచ్ఛిన్నమైన స్వాధీనాభువ సర్వ సంపూర్ణమైన యాజమాన్యపు హక్కు భుక్తమలు కలిగియుండి ఇతరుకెవ్వరకూ ఏ విధమైన తనఖా క్రయం హామీ జప్తు ఛార్జి వగైరా అన్యాక్రాంతములు చేసియుండలేదనిన్నీ, ఈ స్థిరాస్థిని బైండు హామి బాకీలు గాని, ప్రాంసరీ నోటు బాకీలుగానీ, శిస్తు బకాయిలు గానీ చెల్లదగు కోర్టు జప్తులుగానీ, జాయింట్ భాగలబ్ధ తగాయిదాయిలుగానీ మైనరు, మనోవర్తి, వారసత్వ తగాదాయిలుగా గానీ లేనటువంటిన్నీ, నిర్వివాదమైప నిష్పేచీయైన స్తిరాస్థియని మిమ్ము నమ్మించినటువంటి, **డాక్యుమెంట్ నెం.2315/2016** ఆర్.ఎస్. నెం.127/5 దాఖలు య.0.03 సెంట్లకు సరియైన 145.2 చ॥గ॥ లకు సరియైన 121.38 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : నీకును పెరుమాళ్ళ నిరంజన్‌కు జాయింట్‌గా ఉన్న (6 అడుగుల వెడల్పు గల దాని) (39.6 అడుగులు) **దక్షిణము**:శీలం సత్యవతి గారి ఇల్లు (36.10అడుగులు), **పడమర**:పెందుర్తి దయామణి గారి ఖాళీ స్థలం (34అడుగులు), **ఉత్తరం**:పెందుర్తి దయామణి గారి ఖాళీ స్థలం (34.6 అడుగులు).

గంద్ర దీనదయాళ్, అడ్వకేట్ & నోటరీ
సత్తుపల్లి, ఖమ్మం జిలా, సెల్ :9848578963

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్. నెం. 243/2023

బిట్వీన్:
అనుబోతుల వెంకటరామిరెడ్డి ....వాది
వర్సెస్
యెర్రపోతు పండుబాబు, తండ్రి : నాంచారయ్య, నివాసం : పోట్లపాడు గ్రామం, ఉయ్యూరు మండలం – 522 614 .... ప్రతివాది

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 26-9-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 26-9-2025

కొప్పుల రామిరెడ్డి
వాది తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ. సెల్ : 9985910068

పర్యాటకంపై నిర్లక్ష్యం !

- అభివృద్ధికి నోచని బీచ్‌లు
- కనీస మౌలిక వసతులు కరువు
- పిపిపి విధానంలో అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగా మారుతున్నాయి. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి)లో బీచ్‌లు అభివృద్ధి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం... పర్యాటక ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తోంది. కనీస మౌలిక వసతులకు నిధులు కేటాయించకపోవడంతో బీచ్‌లకు వచ్చిన పర్యాటకులు సముద్రతీరంగా తీవ్ర అసౌకర్యానికి గురవ్వాల్సి వస్తోంది.

బీచ్‌లు నిర్లక్ష్యం

111 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతంలో మచిలీపట్నం మండలం మంగినపూడి వద్ద, కోడూరు మండలం హంసలదీవి వద్ద రెండు బీచ్‌లు ఉన్నాయి. ఈ రెండు బీచ్‌లను నెలకు సగటున 55 వేల మంది పర్యాటకులు వస్తారు. మంగినపూడి బీచ్‌కు రోజుకు సగటున 600 మంది, శని, ఆదివారాల్లో 4 వేల నుంచి ఐదు వేల మంది వరకు పర్యాటకులు వస్తారు. ప్రణాళికలు రూపొందించి కేంద్రం నుంచి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి మంగినపూడి, హంసలదీవి బీచ్‌లను అభివృద్ధి చేస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మూడేళ్ల క్రితం ప్రకటించారు. కూటమి ప్రభుత్వం కూడా ఈ బీచ్‌లను అభివృద్ధి చేస్తామని చెబుతోంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీచ్‌లో కనీస వసతులకు పైసా విదల్చలేదు. సముద్ర స్నానం చేసిన వారు దుస్తులు మార్చుకునే ప్రత్యేక గదులు లేక

పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యాటకులు అత్యధిక సంఖ్యలో వచ్చే మంగినపూడి బీచ్‌లో రిసార్టులు, సముద్రంలో ఉప్పునీటి స్నానాలు ఆచరించిన తర్వాత మంచినీరుతో షవర్ బాత్ చేయడానికి గదులు, ఈతకొలను, ఎడ్వంచర్ స్పోర్ట్స్ కోర్టులు ఏర్పాటు చేయడానికి రూ.65 లక్షలతో ప్రణాళికలు రూపొందించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరగా పిపిపి పద్ధతిలో బీచ్‌లను అభివృద్ధి చేస్తామని చెబుతోంది. ఈనేపథ్యంలోనే ప్రయివేటు పర్యాటక సంస్థల ప్రతినిధులు బీచ్‌ను సందర్శిస్తున్నారు. ప్రయివేటు సంస్థలు బీచ్ అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం కేటాయించే భూములపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

మంగినపూడిలో 80 ఎకరాలు

మంగినపూడి బీచ్ సమీపంలో ప్రభుత్వ భూములు 80 ఎకరాలను గుర్తించారు. ఇటీవల కాలంలో ప్రయివేటు సంస్థల ప్రతినిధులు ఈ బీచ్‌ను సందర్శించడం చర్చనీయాంశమైంది. పర్యాటక కేంద్రాల అభివృద్ధి పేరుతో ఈ భూములను ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తారనే చర్చ జరుగుతోంది.

పేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ కాపురస్థులు సూరి పోగు కుమారి (పాత పేరు), గుండెమడుగుల ఇమ్మానుయేల్ కుమారి (కొత్త పేరు). భర్త ఇంటి పేరు సూరిపోగు కుమారి, తండ్రి ఇంటి పేరు "గుండె మడుగుల ఇమ్మానుయేల్ కుమారి" గా కొత్త ఇంటి పేరు ఆధార్ నందు నమోదు చేయుట కొరకు గాను, కావున యావన్మంది ప్రజలు "గుండెమడుగుల ఇమ్మానుయేల్ కుమారి" గా గుర్తించి పిలవగలరని తెలియచేయటమైనది. సెల్ నెం. 6305447991.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT NANDIGAMA
M.V.O.P.No.51/2024

BETWEEN:
Simmasarthi Achaiah. Petitioner
And
P. Siva Krishna and others .Respondents
TO,
Respondent No.2.
Posiri Nirmala W/o Srinivas Goud, Hindu, age 49 years, Owner of the Lorry TS 15 UD 0766, Door No. 11-160, Shanthi Nagar, Patancheru Mandal, Sangareddy District, Pin- 502319.

Please take notice that the above named petitioners got filed the above M.V.O.P., for compensation against you and others and the same stands posted to 08.10.2025. for your appearance. Therefore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-KONKIMALL KRISHNA RAO,
ADVOCATE- JAGGAIAHPET
9848274420.

NANDIGAMA MUNICIPALITY

'e' Procurement Tender Notice Roc No: 255/2025/E1.Dt:22.09.2025

Sl.No	Name of the Work	Grant	Estimate Amount
1	Supply and Delivery of Conservancy items 60 liters Plastic Bins as per the below mentioned specifications, Whistles etc.. for Public Health section for improvement of Sanitation works NandigamaMunicipality 2025	General Funds	Rs.5,00,000/-

Note: All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms No.94, Dt.01.07.2003 I & CAD) Further details can be seen @ 'e' procurement market place @ www.tender.apeprocurement.gov.in
Download of bid documents starts from : 23.09.2025@11.00 A.M
Last Date /time for receipt of tenders on 01.10.2025 @11.00 A.M
Bid Closing on 01.10.2025 @ 5.00P.M
Contact No: 9490781856, 8341509213

Sd/-G.Lovaraju, Commissioner
Nandigama Municipality, Ntr district, AP

అర్జీదారులకు తక్షణ పరిష్కారం చూపాలి : డిఆర్ఓ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం కార్యక్రమంలో అర్జీదారులు విన్నవించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు హాలులో కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఇంచార్జ్ హౌసింగ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజుతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగును, రైతాంగాన్ని రక్షించాలి : రైతు సంఘం

సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగును, రైతాంగాన్ని రక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అర్జీ సమర్పించారు. ఆక్వా రంగాన్ని వ్యవసాయంగా గుర్తించి, భీమా పథకాన్ని వర్తింప చేయాలి. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బిల్లులు, జీతాలు చెల్లించాలి

మొవ్వ జూనియర్ కాలేజీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బిల్లులు, జీతాలు చెల్లించాలాని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆద్వర్యంలో స్పందనలో అర్జీ సమర్పించారు. 2025 జనవరి 4వ తేదీ నుండి మొవ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వండి పెడుతున్న భోజన బిల్లులు- జీతాలు ప్రభుత్వం ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. దీంతో కార్మికులంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు పి.ధనశ్రీ, సి హెచ్ జయరావు, కార్మికులు పి.నాగలక్ష్మి, బి.నాగలక్ష్మి, ఏ.కుమారి లు ఉన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

ప్రేమ్‌రాజ్ మృతదేహం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి వద్ద ఆగి ఉన్న లారీని స్కూటీపై వెళ్తున్న పాస్టర్ ఢీకొని మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం మచిలీపట్నం మండలం బుద్దాయిపాలెంకు చెందిన పాస్టర్ ప్రేమ్ రాజ్ ఆదివారం సాయంత్రం భార్య, కుమార్తె తో కలిసి బాపట్లజిల్లా లోని మోర్తోట గ్రామంలో దేవుని వాక్య పరిచర్య చేసి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ నేపథ్యంలో లంకపల్లి వద్ద టిప్పర్ లారీ సాంకేతిక సమస్యతో ఆగి ఉండడంతో ఈ విషయాన్ని గమనించకుండా స్కూటీపై వెళ్తున్న పాస్టర్ ప్రేమ్ రాజ్ వెనుక నుంచి లారీని ఢీ కొట్టడంతో చాతి దగ్గర తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మతి చెందాడు. భార్య, కుమార్తెకు ఎలాంటి గాయాలు కాలేదు. ఘంటసాల ఎస్ఐ ప్రతాపరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైతుల వద్దకే ఎరువులు తీసుకెళతాం

- వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఎన్. పద్మావతి
- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో రైతుల వద్దకి ఎరువులు తీసుకువెళ్లి పంపిణీ చేసే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఎన్ పద్మావతి తెలిపారు. ప్రజాశక్తి వార్తాపత్రిక లో వచ్చిన "సొసైటి దూరం.. రవాణా భారం" అని వెలువడిన కథనంపై ఆమె స్పందించారు. గన్నవరం మండలంలో ఏప్రిల్1 నుండి ఇప్పటివరకు 1095 మెట్రిక్ టన్నులు యూరియాను రైతులకు సరఫరా చేశామన్నారు. పిఏసిఎస్‌ల ద్వారా 552 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ ద్వారా 530 మెట్రిక్ టన్నులు రైతులకు అందించామన్నారు. ఆర్ ఎస్ కె ల ద్వారా 12 మెట్రిక్ టన్నులు ఇచ్చామన్నారు. అలాగే బుద్దవరం పిఏసిఎస్ కు వచ్చిన యూరియాలో 10 మెట్రిక్ టన్నులు దావాజీ గూడెం గ్రామం లో పంపిణీ చేసినట్లు తెలిపారు. పిఏసిఎస్ బీబీ గూడెం కు వచ్చిన యూరియా లో 10 మెట్రిక్ టన్నులు చిక్కవరం గ్రామ రైతులకు ఇచ్చామన్నారు.

అవసరమైనంత యూరియా అందిస్తాం : కలెక్టర్

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని పురుషోత్తపట్నంలోని యూరియా సరఫరా ఇఫ్కో గిడ్డంగిని సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు వరి పంటకు రెండు సార్లు యూరియా వేసామని ఇంకా మూడో డోసుకు యూరియా అవసరముందని, దసరా పండుగ అయిన తర్వాత యూరియా అందజేస్తే బాగుంటుందని రైతులు జిల్లా కలెక్టర్ దష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో యూరియాను తప్పకుండా సరఫరా చేస్తామని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గన్నవరం తహసిల్దారు శివయ్య పాల్గొన్నారు.

నేడు ,రేపు విజయవాడలో లోక్‌సభ కమిటీ సమావేశాలు : ఎంపి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : లోక్‌సభా సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ సమావేశాలు విజయవాడలో సెప్టెంబర్ 23, 24 తేదిలలో జరగనున్నాయని కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తున్న మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి కమిటీ సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 12 మంది ఎంపీ లు హాజరు కానున్నారని అయన తెలిపారు.ఈ సమావేశాలకు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సహా ప్రముఖ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్ లు హాజరవు తున్నారని, ఈ సమావేశాలలో బ్యాంకులకు సంబందించిన వివిధ విషయాలపై లోతైన చర్చలు, పరిష్కార మార్గాలు కోసం చర్చలు ఉంటాయని ఎంపి బాలశౌరి తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులు, విఆర్ఎల ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఎలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జె ఎ సి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ద్వంద వైఖరి ప్రదర్శిస్తుం దన్నారు. గెలవకముందు విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చాక పట్టించుకోవట్లేదన్నారు. జిపిఎఫ్ పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు విడుదల చేయాలని కోరారు. జేఏసీ చైర్మన్ బి. శ్రీనివాసరావు, కన్వీనర్ వి. అంకబాబు, ఎల్. రామ్మోహన్రావు, పి. డేవిడ్ రాజు, ఎ. రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

విఆర్ఎల ధర్నా: గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని గ్రామ రెవిన్యూ సహాయకులు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ రెవిన్యూ సహాయకుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో సోమవారం విఆర్ఎలు కలెక్టరేట్ ధర్నా చౌక్లో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్ర శేఖర రావు కి వినతి పత్రం అందజేశారు. అధ్యక్షులు బొడ్డు వెంకటరత్నం, కార్యదర్శి చాట్ల రమేష్, ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, జ్యోతి, కె. మహేష్, పి. వీర వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రసన్న పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు, పెనమలూరు మండల పరిది. లో ఇటీవల సంభవించిన భారీ ఈదురు గాలుల వల్ల నష్టపోయిన పంట పొలాలను కంకిపాడు హార్టికల్చర్ అధికారి ఈ. హర్చంద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన పెనమలూరు, పొరంకి, ఈడుపుగళ్ళు, ప్రొద్దుటూరు, దావులూరు తదితర గ్రామాలలో రైతులతో మాట్లాడి పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ముఖ్యంగా అరట పంటకు సుమారు 90 ఎకరాల వరకు నష్టం జరిగినట్లు గుర్తించారు. పంటలకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి, పైఅధికారులకు నివేదన అందజేస్తామని వివరించారు.

రోడ్డుపై నిలిచిన నీరు

వర్షం పడిందా.. రోడ్డంతా చెరువే...

ప్రజాశక్తి.-గన్నవరం : కోట్ల రూపాయలతో ఆధునిక అపార్ట్మెంట్లు కడతారు. కానీ వర్షం పడితే నీళ్ల పోయే డ్రైనేజీ మాత్రం మర్చిపోతారు. ఇది కేసరపల్లి పంచాయతీ పరిధిలో హెచ్సీఎల్ ఎదురుగా ఆధునిక భవన సముదాయం వద్ద నెలకొన్న పరిస్థితి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నీరంతా రోడ్డుపై నిలిచిపోయి చెరువుల మారిపోయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : బాపుల పాడు మండలం బండారు గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వర్షాల కారణంగా మురుగు కాలవల్లో నిరంత రోడ్లపైకి వస్తుందని, ఇళ్లలో మురుగు బయటకు పోయే పరిస్థితి లేదని మహిళలు చెప్పారు. మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. బర్రె సునీత, పీక ఆదిమా, కుమారి, బర్రె సాంబయ్య, సిపిఎం పార్టీ నాయకుడు బర్రె లెనిన్ పాల్గొన్నారు.

గీతాంజలి శర్మ గొప్ప కార్యశీలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లాలో ప్రతి పనిని ఎంతో అంకిత భావంతో నెరవేర్చారని, అప్పగించిన పనిని నెరవేర్చడంలో గొప్ప కార్యశీలి అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గీతాంజలి శర్మకు జిల్లాలో చేసిన విశిష్ట సేవలకు గాను కృష్ణాజిల్లా తరపున సోమవారం రాత్రి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కృష్ణా జేసీగా ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావుతో పాటు కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూర్వ జేసీ సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో సున్నితమైన, పెద్ద నియోజకవర్గమైన గన్నవరం రిటర్నింగ్ అధికారిగా, ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం లోనూ, బుడమేరు వరదలు ఎదుర్కోవడం, ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా చేపట్టటం, మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ, రీసర్వే వంటి విధులు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో పనిచేసిన క్రమంలో ప్రతి అధికారి, ఉద్యోగి నుంచి ఎంతో సహకారం పొందానని అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గుడివాడ, ఉయ్యూరు, బందరు ఆర్డీవోలు జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, కే స్వాతి, సర్వే ఏడి జోషిలా, డీఆర్డిఏ పీడీ హరిహరనాథ్, పర్యాటక శాఖ జిఎం రామలక్ష్మణరావు, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, పూర్వ జేసీతో పని చేసిన నాటి అనుభూతులను ఈ సందర్భంగా పంచుకున్నారు.

గీతాంజలి శర్మకు జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్, అధికారులు

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలపై 25న 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బాధితులు సమస్యలపై ఈనెల 25 తేదీ గురువారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి చీకటి రాజేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం పూలే విజ్ఞాన కేంద్రం లో బుర్ర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ ఎస్టీల సంక్షేమం కొరకు తీసుకున్న నిర్ణయాలు అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని మండలాల్లో కమిటీలు వేయాలని, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా దళితుల్లో చైతన్యం తీసుకురావాలని, రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు నిర్వహించాలని, జిల్లాలో అనేక మండలాల్లో స్మశాన భూములు లేక దళిత వాడల్లో రోడ్ల పక్కన కాలువ గట్ల పక్కన ఖననం చేయడం జరుగుతుందని ప్రభుత్వం దీనిపై స్పందించాలన్నారు. కలపాల రవి, దాసు, తిరుపతయ్య, ఆనంద్ బెనర్జీ, పేటిటి రాజు శరత్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు ప్రారంభం

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ, సిటీ, అర్బన్ : విజయవాడ శ్రీ కనక దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాల సందర్భంగా తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను సందర్శకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. తొలి రోజున 51,480 మంది దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. దర్శనానికి సరాసరిన 35 నిముషాల సమయం పట్టింది. చిన్నారులు తప్పిపోకుండా 3,441 ట్యాగ్‌లు చిన్నపిల్లలకు వేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం నిర్వహించారు. 14,844 మంది అన్న ప్రసాదం స్వీకరించారు.

పలువురు ప్రముఖుల సందర్శన

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. ప్రముఖులకు దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, దుర్గగుడి ఇఒ వీకే శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఎంఎల్‌సి కావలి గ్రీష్మ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు దర్శించుకున్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు మణిశర్మ తన బందంతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రజలకు శుభం కలగాలని, వర్షాలు సమద్ధిగా కురిసి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

పటిష్ట ఏర్పాట్లు : పలువురు మంత్రులు వెల్లడి

మీటియా పాయింట్ వద్ద మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ అందరికీ దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో ప్రజలు ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా దుర్గమ్మ దర్శనం చేసుకుని వెళుతున్నారని తెలిపారు. క్యూలైన్లన్నీ సజావుగా సాగుతున్నాయని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాని తెలిపారు. దాదాపు 4 వేల మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నారని చెప్పారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది సందర్శకుల సంఖ్య 20 లక్షల వరకు ఉండవచ్చున్నారు.

కలెక్టర్, విఎంసి కమిషనర్ విస్తృత తనిఖీలు

కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర వివిధ ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించారు. వినాయకుని గుడి వద్ద క్యూలైన్ ప్రారంభం నుంచి చిన్న రాజగోపురం వరకు కాలినడకన సామాన్యుల క్యూలైన్ ద్వారా నడిచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినాయకుడి గుడి, విఎంసి పాయింట్, కేశఖండనశాల, సీతమ్మ వారి పాదాలు, పున్నమి ఘాట్, అన్న ప్రసాద కేంద్రం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వైద్య శిబిరాలలో చేసిన ఏర్పాట్లు కూడా తనిఖీ చేశారు. అలాగే క్యూలైన్లలో ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్‌డిఒ కావూరి చైతన్య తదితరులు సందర్శకులతో మాట్లాడారు. ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో విఎంసి చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు క్యూఆర్ కోడ్ ఉపయోగించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా సమయాలను కేటాయించినట్లు చెప్పారు.

రూ.22 లక్షల ఆదాయం

దసరా ఉత్సవాల్లో తొలిరోజు సాయంత్రానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల రూపంలో 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం వచ్చింది. రూ.300 టికెట్లు 3వేలు విక్రయించగా, రూ.9 లక్షల ఆదాయం వచ్చిందని, రూ.100 టికెట్లు 3,100 విక్రయంతో రూ.3.10 లక్షల ఆదాయం, రూ.15 విలువైన లడ్డులూ 10 వేలు విక్రయించగా రూ.1.50 క్షలు, రూ.100 విలువైన లడ్డు బాక్సులు 7,700 విక్రయంతో రూ.7.70 లక్షల ఆదాయం వచ్చింది. ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా రూ.38 వేలు, ప్రత్యేక చండీ హోమం ద్వారా రూ.4 వేలు, పరోక్ష ప్రత్యేక శ్రీచక్రనవార్చన నిర్వహణతో రూ.30 వేలు, ప్రత్యేక ఖడ్గమాలార్చాన ద్వారా రూ.20,464, కేశఖండన ద్వారా రూ.56,800 ఆదాయం వచ్చింది.

విజయవాడకు మరింత ప్రాధాన్యత

ఉత్సవ్ ప్రారంభంలో వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్: రాజధాని అమరావతితో విజయవాడ ప్రాధాన్యత మరింత పెరిగిందని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో 'ఒకే నగరం - ఒకటే సంబరం' అనే నినాదంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌ను ఆయన... మంత్రి నారా లోకేష్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయవాడ ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా కష్ణా నదీ తీరాన క్రాకర్ షోను తలకించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి వైభవం ప్రపంచానికి తెలియాలని, ప్రపంచపటంలో విజయవాడ, గుంటూరులతో కలిసిన అమరావతి నూతన వైభవం సంతరించుకోవాలని ఆకాంక్షించారు. అమత్ నగరాల్లో విజయవాడ అభివద్ధి చెందిందని చెప్పారు. కొండపావులూరులో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, సూరంపల్లిలో ప్లాస్టిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ సంస్థ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ప్రత్యేక దూరదర్శన్ కేంద్రం, రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసు, విజయవాడ విమానాశ్రయాన్ని అంతర్జాతీయంగా తీర్చిదిద్దడంతో పాటు టెర్మినల్ సామర్థ్యం పెంపు, ముక్త్యాల నుంచి విజయవాడ వరకూ బకింగ్ హాం కెనాల్ అభివద్ధి, గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం, మంగళగిరిలో ఎయిమ్స్... ఇవన్నీ విజయవాడ - అమరావతి - గుంటూరు అభివద్ధిని దష్టిలో పెట్టుకుని తీసుకున్న చొరవలేనని చెప్పారు. విజయవాడ ఘన చరిత్రను వెంకయ్యనాయుడు గుర్తు చేశారు.

పున్నమి ఘాట్లో అలరించిన క్రాకర్ షో

విజయవాడ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం పున్నమి ఘాట్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా కష్ణా నదీ తీరాన క్రాకర్ షో ఏర్పాటు చేశారు. ఈ షోను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, వసంత కష్ణ ప్రసాద్, సుజనా చౌదరి, తంగిరాల సౌమ్య, బోండా ఉమా, గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, వెనిగండ్ల రాము, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ తదితరులు తిలకరించారు. ఈ షో వీక్షకులతోపాటు ముఖ్యఅతిథులను అలరించింది. ముఖ్య అతిథులకు ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. పున్నమి ఘాట్లో దుర్గమ్మ ఆలయం రూపంలో వేసిన సెట్టింగ్ వేశారు.

విజయవాడ ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఐజిఎంసి స్టేడియంలో హెలీ రైడ్ ప్రారంభం

'విజయవాడ ఉత్సవ్'తో రాజధాని అమరావతికి మరింత గుర్తింపు తీసుకు వస్తుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ వేడుకల సందర్భంగా నగర ప్రజలకు, పర్యాటకులకు వినోదం, ఆకర్షణ కలిగించేలా విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో హెలికాప్టర్ రైడ్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి మంత్రి మండిపల్లి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, యువ నాయకులు కేశినేని వెంకట్, గద్దె క్రాంతి, బొండా సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనం చేసుకున్న అనంతరం విజయవాడ ఉత్సవ్‌ను తిలకించి వెళ్లాలని సూచించారు.

అబ్బురపరిచిన కూచిపూడి నత్యం

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా మొదటిరోజు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు సంగీత కళాశాలలో సాయంత్రం 6 గంటలకు కూచిపూడి నత్య కార్యక్రమం కన్నుల పండువుగా సాగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్యాచార్య చింతా వెంకట శివ రామ కష్ణ కుమార్ వారి శిష్య బందం చే కూచిపూడి నత్య రవళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నత్య కళాకారులు చంద్రిక, సుప్రియ, యశస్వినీ, భార్గవి, చార్విశ్రీ, తుషార వెన్నెల, నిత్య లు ప్రదర్శించిన గణేష్ స్తుతి, గరుడ గమన,కష్ణం కలయసఖి, శ్రీ శారదాంబ, ఓం శర్వాణి కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు.

నేటి కార్యక్రమాలు (సాయంత్రం 6 గంటల నుండి)

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా మంగళవారం పున్నమి ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కళాశాలలో జరిగే కార్యక్రమ వివరాలను ఉత్సవ్ కమిటీ సభ్యులు అనిల్ సుంకర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి ఎగ్జిబిషన్ ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు.

పున్నమి ఘాట్లో

- కూచిపూడి శాస్త్రీయ ప్రదర్శన –కావ్య కంచర్ల, మానస శాస్త్రీయ ప్రదర్శన
- సరేగమ విన్నర్ వాగ్గేవి సంగీత ప్రదర్శన
- అభిజిత్ నెయిర్ లైవ్ ఫెర్ఫామెన్స్

తమ్ములపల్లి కళాక్షేత్రంలో

- అనూష నాయుడు బందంతో నత్య ప్రదర్శన
- తుషార పూర్ణ వల్లి శిష్య బందంతో సంగీత వాయిద్య ప్రదర్శన
- అనంతపురంకు చెందిన సి.రాముతో ఉరుములు ప్రదర్శన
- కాకినాడ మధవపట్నంకు చెందిన సి.తోట బాలకష్ణతో తోలు బొమ్మలాట ప్రదర్శన
- ఉషోదయ నాట్యమండి వారిచే భూకైలస్ పౌరాణిక నాటక ప్రదర్శన

ఘంటసాల సంగీత కళాశాలలో

- విజయవాడకు చెందిన కె.వాసుదేవరావు బృందంతో కూచిపూడి నత్య ప్రదర్శన, విజయకుమార్ కర్రసాము-కత్తి సాము ప్రదర్శన
- పామర్రుకు చెందిన ప్రగతి ఇన్ స్టిట్యూట్ వారిచే బందావన చెక్క భజన ప్రదర్శన
- విజయవాడకు చెందిన శైల శ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన
- తోలు బొమ్మలాట
- సాంఘిక నాటకం ప్రపంచతంత్రం (అండ్) పేగు రాసిన శాసనం.

వెండి ఆభరణాలు బహూకరణ

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడిలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి 1,41,528 రూపాయల విలువ గల వెండి, బంగారు ఆభరణాలను కూచిపూడి గ్రామస్తులు భాగవతుల రామ తారకం ఇందిరాదేవి దంపతులు సోమవారం బహూకరించారు. అమ్మవారికి బంగారు ముక్కెర, 947 గ్రాముల బరువు గల వెండి కమలాలు, పాదాలు, అభయ హస్తం, ఒక జతగజ్జలపట్టాలు ఆలయ ధర్మకర్తల మండలి ద్వారా అర్చకులు అందజేశారు.

వావిలాల గోపాలకృష్ణయ్యకు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆంజనేయ పేటలోని సుందరయ్య భవనంలో వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదపారుపూడి మండలం డిప్యూటీ ఎంఈఓ వంగా శ్రీనివాస్ విశిష్ట అతిథిగా సిపిఎం నాయకులు ఆర్.సి.పి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యుడుగా ప్రజా సమస్యల పరిష్కారానికి అహోరాత్రులు శ్రమించిన నిజమైన ప్రజా నేత వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయుడు కావూరి శ్రీధర్‌కు వావిలాల గోపాలకృష్ణయ్య స్ఫూర్తి సాహితీ పురస్కారం 2025ను అందజేశారు. తెలుగు భాషా వికాస సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్, సభ్యులు అవిర్నేని వెంకటేశ్వ రరావు, చోడవరపు రూపా, లంకా సురేంద్ర, పివిఎన్‌వి రాజకుమారి పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో కృష్ణ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పిల్లలకు వాలీబాల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, డాన్స్ పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కృష్ణ చిల్డ్రన్ క్లబ్ కన్వీనర్ కీర్తి, ట్యూషన్ టీచర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లాలో భారత ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంపూర్ణ పర్యవేక్షణ అధికారి, సిఆర్ పి ఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 24వ తేదీన నూతన ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ పర్యటన నేపథ్యంలో సోమవారం ఉదయం సిఆర్పిఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర ఇంటలిజెన్స్ భద్రత విభాగం డిఐ జి. హఫీజ్, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కె రెడ్డి లతో కలిసి గన్నవరం అంతర్జా తీయ విమానాశ్రయంలో సంబంధిత అధికారులతో ముందస్తు భద్రత ఏర్పాట్లపై (ఏఎస్ఎల్) సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదీన సాయంత్రం 4:20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, తదుపరి 5 గంటలకు విజయవాడకు చేరుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటారని, అనంతరం 5:40 గంటలకు పున్నమి ఘాటును సందర్శించి 7:20 గంటలకు బయలుదేరి తిరుపతికి వెళతారన్నారు. సమావేశంలో ఏఎస్ఎల్ అధికారి సిఆర్పిఎఫ్ కమాండెంట్ ధర్మ బీర్ జకర్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తేజ్ బహదూర్, డిపిఓ డాక్టర్ జే.అరుణ, డిఎస్‌పి మోహన్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దసరా సెలవులలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2,వ తేదీ వరకు దసరా ఉత్సవాలు సందర్భంగా సెలవు ప్రకటించారని, కానీ ప్రభుత్వ ఆదేశాలను విద్యాశాఖ ఆదేశాలను కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పెడ చెవిన పెట్టి ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నా యన్నారు. ఎక్కడైతే ప్రత్యేక తరగతులు పేరుతో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర జిల్లా కమిటీ సభ్యులు బషీమ్,జైకర్, మండల కార్యదర్శి ప్రదీప్ తదితరులు ఉన్నారు .

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : సమాజంలో పేద వద్దుల సంక్షేమ కోసం మానవత సేవ సంస్థ కృషి చేస్తోందని పామర్రు మానవత అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు పేర్కొన్నారు. పామర్రు లోని రామాంజ నేయ కాలనీలో 15 మంది వృద్ధులకు మానవత జీవిత కాల సభ్యులు అల్లాడ సోమశేఖర్ తన తండ్రి అల్లాడ సీతా రామయ్య జ్ఞాపకార్థం వస్త్రాలు పంపిణీ చేశారు. మానవత ప్రతినిధులు సీతాల ప్రసాద్, పిఎంఎస్. ప్రసాద్, సోమవరపు రామారావు,కేసాని రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావును పరామర్శించిన విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన న్యాయ వాది కోలా సుబ్బారావును ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాస రావు పరామర్శించారు. న్యాయ వాది సుబ్బారావు గుండెకు సంబం ధించిన శస్త్ర చికిత్స చేయించు కున్నారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ అవనిగడ్డ లోని సుబ్బారావు ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది సుబ్బారావు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె మునసయ్య, బర్మా బుజ్జి పాల్గొన్నారు

సుబ్బారావును పరామర్శిస్తున్న శ్రీనివాస్

చెత్త డంప్ చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు : ఉప్పలూరు, కేసరపల్లి గ్రామాల సరిహద్దుల్లో చెత్తాచెదారాలను వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం తిరుగు ప్రయాణంలో మచిలీపట్నం వస్తూ కేసరపల్లి కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామ సరిహద్దుల్లోని బుడమేరు వాగు ప్రవాహం సమీపంలో చెత్తాచెదారాలతో వున్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. దాని వివరాలు కలెక్టర్ అడుగగా కొందరు గుర్తు తెలియని వారు ఎవరూ లేని సమయంలో చెత్తాచెదారాలను తీసుకుని వచ్చి అక్కడ పడవేసి వెళుతున్నారని గ్రామపంచాయతీ అధికారులు చెప్పగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఆ ప్రాంతంలో గట్టి నిఘా ఉంచి చెత్తాచెదారాలు ఎవరు వేస్తున్నారో గమనించాలని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీలో కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదు పాల్గొన్నారు.

పని గంటలు పెంచడంపై నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీనివాస సెంటర్ వద్ద పని గంటల పని విధానానికి వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గతంలో కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం10 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, సాహితీ స్రవంతి పట్టణ కార్యదర్శి లంకా సురేంద్ర, యేషయ్య, ఆలూరి విజయకుమార్ పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణ పరిధిలోని 11వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ ఏ విజయప్లోరెన్స్ మాట్లా డుతూ 3 సంవత్సరాల్లోపు పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల ఏ విధంగా కేర్ తీసుకోవాలో వారి ఆహారం ఎక్కువ పోషకాలు అందించాలో వివరించారు. అలాగే 6 సంవత్సరాల పిల్లలలో ఐక్యూ లెవెల్స్ బాగా అభివద్ధి చెంది ఉంటుందన్నారు. మనం ఏది నేర్పిస్తే వాళ్ళు అదే నేర్చుకుంటారు కాబట్టి ఆరు సంవత్సరాల పిల్లలకు తొలి గురువులు తల్లిదండ్రులే అన్నారు. 11వ వార్డు ఇన్చార్జి ఎస్‌డి జబీన్, మౌలాలి, అంగన్వాడి కార్యకర్తలు, ఎల్ ఆర్ రాజేశ్వరి, అర్హతున్నిస పాల్గొన్నారు.

కొండలమ్మ నవరాత్రులు ప్రారంభం

- తొలిసారిగా పాలకవర్గంతో నిర్వహణ
- కృష్ణాజిల్లాలో అత్యధిక ఆదాయం కలిగిన ఆలయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేమవరం శ్రీ కొండలమ్మ కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా నూతన పాలకవర్గంతో నవరాత్రులను నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయానికి ప్రతి ఆదివారం కృష్ణాజిల్లా నుంచే గాక ఇరు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి మొక్కుబడులు చెల్లిస్తున్నారు. వారానికి 25 నుంచి 30వేల మంది భక్తులు తల్లిని దర్శించుకుంటున్నారు. గురువారం కూడా అమ్మవారికి భక్తుల తాకిడి ఉంటుంది. అమ్మవారు కొలువైన ప్రాంతం ఎంఎన్‌కే ప్రధాన రహదారి కావటంతో ఎవరు రోడ్డు వెంబడి వెళ్లినా ఆమె దర్శనం కొరకు నిలుస్తున్నారు. వాహనాల్లోనే గాక నడిచి వెళ్లినా రాకపోకల్లో గుడి వద్ద ఆగి... అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మనసులో మాట అనుకున్నంతనే అవి తీరుస్తున్న అమ్మవారి ఆలయానికి భక్తుల తాకిడి నానాటికీ పెరిగిపోతుంది. సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు, రైతులు ఒక్క రంగమే కాదు అన్ని రంగాలకు చెందిన వారి నుంచి పూజలందుకుంటున్నారు. మొక్కుకున్న మొక్కుబడులను చెల్లించేందుకు భక్తులు పాల పొంగళ్లను పొంగించి తల్లికి సమర్పిస్తారు. కృష్ణాజిల్లాలోనే శక్తి ఆలయాల్లో దేవాదాయ లెక్కల ప్రకారం ఆదాయంలో ప్రముఖ స్థానంగా ఈ ఆలయం నమోదు కాబడింది. 2005లో ఈ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. భక్తుల నుంచి ఏడాదికి దాదాపు రూ. 2కోట్లు కానుకల రూపంలో ఆదాయం వస్తుంది.

శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్నశ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, జంగమోహనరావు కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దర్శనం చేసుకున్నా నాయకులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే.మోహన్, ధర్మకర్తల మండల సభ్యులు పుష్పమాల కత్తాలను చేసి అమ్మవారి శాశ్వతములతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు... ఆకుల కొండలరావు, ఆలయ ఈఓ

తల్లి సన్నిధిలో ఏటా దసరా నవరాత్రి మహోత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తున్నాం. దుర్గాష్టమి రోజున కనకదుర్గపుల వాయిద్యాలు, బాణాసంచా, చిత్ర విచిత్ర వేషధారణలతో చుట్టుపక్కలున్న గ్రామాల్లో అమ్మవారి భారీ ఊరేగింపు కొనసాగుతుంది. వేలాది మంది భక్తులకు అన్నసమారాధన ఆ రోజు ఉంటుంది.

కొండలమ్మకు సేవ అనేది నా పూర్వ జన్మ సుకృతం ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్), దేవస్థాన చైర్మన్

కొండలమ్మ చైర్మన్‌గా దసరా నవరాత్రుల్లో సేవ చేసుకునే భాగ్యం లభించటం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా. ఏటా దసరా నవరాత్రుల్లో జిల్లా నలుమూలల నుంచే గాక ఇతర రాష్ట్రాల నుంచి విచ్చేసే భక్తుల ఉల్లాసం కొరకు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయి.

పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: కూటమి ప్రభుత్వం 8 గంటల పనిని రద్దు చేసి 10, 13 గంటల పని, మహిళలకు 24 గంటలూ పని, ఓవర్ టైం పని 14 గంటలకు పెంచుతూ చేసిన సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో విజయవాడ బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రాణాలు తెగించి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని రద్దు చేసి 13 గంటల పని అమలుకు చట్టం తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. రాత్రి వేళల్లో మహిళలకు డ్యూటీలు వేయడం దారుణమన్నారు. కార్మికుల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వారికి వ్యతిరేకంగా పని చేయడం సరికాదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండస్ట్రీలలో, షాపులలో 13 గంటలు పని చేయాలని సిఫారసు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు

విజయవాడలో...

జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుప్రజ, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, నగర నాయకులు టి.ప్రవీణ్ ఎన్.నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, ఎం.సోమేశ్వరరావు, మురళీ, రమణ, పులి అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వై.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పారిశ్రామిక వాడలో హెచ్‌పి గ్యాస్ కంపెనీ వద్ద కాంట్రాక్టు వర్కర్స్, ముఠా వర్కర్స్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ పని గంటలు పెంచుతూ చేసిన చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని

ఇబ్రహీంపట్నంలో...

మైలవరంలో...

డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాబు నాయక్, కె రమేష్, హరీష్, జాషువా, రామారాజు, గోపికృష్ణ, ఏలీయా రాజు, దుర్గారావు, సాంబయ్య పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పుష్పకుమారి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సిహెచ్ శారద, సరోజినీ, ఉష, పద్మ, అనిల్, శివకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుకిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ ప్రభు కిషోర్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ హరిత, వరుణ్ మోటార్స్ సంయుక్తంగా పలు సేవా కార్యక్రమాలను బెంజిసర్కిల్ సమీపంలోని వరుణ్ మోటార్స్ ఆవరణలో సోమవారం నిర్వహించారు.

కేన్సర్‌పై అవగాహనా సదస్సు, మొక్కల నాటడం, మొక్కలు పంపిణీ, అవయవదానంపై అవగాహనతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్, డాక్టర్ బి.హరిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షుడు కొటా ఫణీంద్ర, కార్యదర్శి కాకాని శ్రీనివాస్, యోగా గురువు అంకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సోమోజు రామనాథం మాట్లాడుతూ 12వ పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి, మున్సిపల్ కార్మికులందరికీ పిఆర్‌సి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా, పార ఎలకమ్మ, బుజ్జి, బత్తుల వెంకటేశ్వర్లు, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

లారీడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-వీరులపాడు: రవాణా రంగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జుజ్జూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు బండారుపల్లి మహేష్ మాట్లాడుతూ లారీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు

ఏర్పాటు చేయాలని, పోలీసుల వేధింపులు అరికట్టాలని, ప్రమాదాలకు గురైన లారీ డ్రైవర్ కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, డ్రైవర్ లైసెన్స్ ఉన్న వారందరికీ రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి, షాహుషు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు పి.శ్రీహరి పిహెచ్‌డి పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డెవలప్మెంట్

ఆఫ్ వేరియేషనల్ మోడ్ డి కంపోజిషన్ బేస్డ్ డీప్, ఆర్కిటెక్చర్ ఫర్ విండ్ స్పీడ్ ప్రెడిక్షన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు.

విజ్ఞాన్‌లో బతుకమ్మ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్కూల్లో సమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణి పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.కాంతారావు, ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, సంతోష్, దాసరి నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, జె.వెంకట్రావు పాల్గొన్నారు.

ఆరు లక్షల కార్ల విక్రయాలే లక్ష్యం

వరుణ్ గ్రూపు అధినేత ప్రభుకిషోర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరుణ్ గ్రూపు నుంచి ఆరు లక్షల కార్లు విక్రయించాలనే లక్ష్యంగా పెట్టుకుని ముందు సాగుతున్నాయని వరుణ్ గ్రూపు అధినేత ప్రభు కిషోర్ తెలిపారు. నగరంలోని కరెన్సీ నగర్ నోవాటెల్ హోటల్లో వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, సీఎండి వరుణ్, వరుణ్ హాస్పిటల్స్ సీఈవో వర్గ విలేకరులతో మాట్లాడారు. 1995లో జెట్కో ట్రాక్టర్లు, ఎన్‌ఫీల్డ్ డీలర్స్ షిప్‌తో వ్యాపారాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం పద్మజ కమర్షియల్ సంస్థ ఏర్పాటు చేసి కార్ల డీలర్ షిప్, పద్మజ ఫైనాన్స్ సంస్థ ప్రారంభించామని చెప్పారు. 1982లో వైజాగ్‌లో వరుణ్



బజాజ్ సంస్థను ఏర్పాటు చేసి చేతక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేశామన్నారు. ప్రస్తుత కేంద్రం ప్రభుత్వం జీఎస్టీ మినయింపు ఇవ్వడం వల్ల బైక్ ఉన్న వాళ్లు కార్లు కొనుగోలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నెలకు 4 లక్షలు, కార్లు నెలకి 6 లక్షలు విక్రయాలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

రూ.2.50 లక్షల జరిమానా వసూలు

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ అధికారులు తనిఖీ చేసి అక్రమంగా విద్యుత్తును వినియోగించిన వారి నుంచి రెండు లక్షల 50 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు విజయ్ కుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వసంతరావు తెలిపారు. 45 టీములుగా ఏర్పడి 498 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్తును వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఐదో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ప్లాంట్ ఏకౌంట్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి ఐదో రోజుకు చేరుకున్నాయి. తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు భారత మజ్దూర్ సంఘం మద్దతు ప్రకటించి కార్యవర్గ సభ్యులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్రకుమార్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకునూరి రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ ప్రశాంతం

ప్రజాశక్తి-తిరువూరు: టేకులపల్లి సొసైటీలో ఆదివారం తలెత్తిన గందరగోళాన్ని దృష్టిలో పెట్టుకున్న అధికారులు సోమవారం వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన యూరియా పంపిణీ కార్యక్రమానికి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా 555 యూరియా కట్టలను అందజేశారు. మండల వ్యవసాయ అధికారి పి.పద్మ, తిరువూరు సెక్టార్- 1 ఎస్ఐ సత్యనారాయణ, సొసైటీ కార్యదర్శి కె.సూర్యారావు, ఆర్ఐ ఎం.వెంకటేశ్వరరావులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

టైలర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-చందర్లపాడు: టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చందర్లపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ టైలర్స్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, సంక్షేమ

చందర్లపాడులో...

బోర్డు ఏర్పాటు చేయాలని, కుట్టు మిషన్లు కొనుగోలుకు రుణాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు మండల కన్వీనర్ ఈరద కమల, చందర్లపాడు మండల టైలర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ కరీం, యూనియన్ కార్యదర్శి సాధనాల రాము, షేక్ మస్తాన్ వలి, రహమతుల్లా జానయ్య, రామారావు, భాషా లాల్ సా తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా మాట్లాడుతూ టైలరింగ్ వృత్తినే జీవనోపాధిగా చేసుకుని పనుల్లేక ఇబ్బందులు పడుతున్న టైలర్లకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల, విద్యార్థుల యూనిఫారాలను స్థానిక టైలర్లతోనే కుట్టించాలని, టైలరింగ్ షాపులకు కరెంటు బిల్లుల్లో సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోటా రవికుమార్, సోమోజు రామనాథం, టైలర్లు షేక్ దాదాసాహెబ్, టి వెంకటేశ్వర్లు, జల్లా రవి, జిల్లా ఆంజనేయులు, పార్వతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గోడాడీ తన కొత్త ఏఐ ఆధారిత వెబ్‌సైట్ బిల్డర్ గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్‌ను విడుదల చేసిందని నిర్వాహకులు కె.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న వ్యాపార యజమానులు ఏఐ సాధనాలను ఉపయోగించడం ద్వారా వారానికి 15 గంటలు ఆదా చేస్తున్నారని అన్నారు. ఇది వారి వెబ్‌సైట్ నిర్మాణ అవసరాలకు ఒక గొప్ప సాధనంగా చేస్తుందని తెలిపారు. వర్డ్‌ప్రెస్ సైట్‌ను వేగంగా లైవ్‌లోకి తీసుకురావడానికి, కోడ్ రాయడం, టెంప్లేట్‌లతో గడపడం ఒక పాత పద్ధతి అని గోడాడీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ సెర్గెజ్ అన్నారు.

పలుచోట్ల దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రజకుల బజారులో దేవి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండపల్లిబాబు, వార్డు మెంబర్ ఉయ్యూరు రామ్మోహన్‌రెడ్డి, లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్‌లో మహాలక్ష్మి అలంకారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దసరా సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాన్ని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలు పురస్కరించుకుని దేవస్థానంలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం

కమిటీ గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు పొట్నూరి రాజా, శీరం వెంకటరావు, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్లా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రెవెన్యూ కార్యాలయ భవనం

- ఏడేళ్లుగా ఆగిపోయిన నిర్మాణం
- ఎండకు ఎండి, వానకు తడిసి శిథిలమవుతున్న భవనం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం రెవెన్యూ కార్యాలయం 28 గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తోంది. అలాంటి ఈ కార్యాలయంలో కొత్త భవన నిర్మాణ పనులు ఆగిపోయి ఏడేళ్లు అయ్యింది. స్లాబులో దశలోని పనులు ఆగిపోవడంతో ఎండకు ఎండి.. వానకు తడిచి భవనం దెబ్బతింటోంది. అందుబాటులోకి రాకుండానే శిథిలమై పోతుందేమో అంటున్నారు గ్రామస్తులు. అభివద్ధికి పెద్దపీటవేస్తామని చెబుతున్న ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గుమ్మం దాటడం లేదనడానికి.. సగంలో ఆగిపోయిన ఈ రెవెన్యూ కార్యాలయ భవనం నిలువెత్తు సాక్ష్యం.

వందేళ్ళ పైబడిన చరిత్ర..

గన్నవరం రెవెన్యూ కార్యాలయానికి వందేళ్ల పైబడి చరిత్ర ఉంది. 1821లో బ్రిటిష్ ప్రభుత్వం ఈ కార్యాలయాన్ని నిర్మించింది. పెద్ద రాతి రాళ్లను చిక్కి గానుగ సున్నంతో 20 అడుగుల ఎత్తున నిర్మించారు గోడలు. ఎమ్మార్వో ఛాంబర్ తో పాటు మిగిలిన సిబ్బందికి అవసరమయ్యే విధంగా ఎల్ ఆకారంలో దీన్ని నిర్మించారు. రెవెన్యూ రికార్డులు దాయడానికి పెద్ద హాల్ సదుపాయం కల్పించారు. రాతి గోడలు బాగానే ఉన్నా.. పైన వేసిన పెంకులు పగిలిపోవడం వానలకు నీరుకారి క్రమంగా దాని కింద ఉన్న చెక్కలు కుళ్ళిపోయి విరిగిపోయాయి. గడచిన పదేళ్లలో పైన పెంకులు మొత్తం దెబ్బతినడం వల్ల వాన పడితే కార్యాలయం మొత్తం తడిచిపోయి చెరువులా మారిపోయింది. సిబ్బంది పనిచేయడం కష్టంగా మారింది. ఈ క్రమంలో అప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కొత్త భవనానికి రూ. 90 లక్షల నిధులు మంజూరు చేయించారు.

2018 లో కొత్త భవనం పనులు ప్రారంభం

రెవెన్యూ కార్యాలయ ఆవరణలో పాత భవనానికి ముందు ఖాళీగా ఉన్న స్థలంలో కొత్త భవన నిర్మాణానికి 2018 ఆగస్టులో శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం రూ. 90 లక్షల రూపాయల నిధులు కేటాయించింది. నిర్మాణ పనులకు సబ్ కాంట్రాక్టు పొందిన సత్యబాబు ఏడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన నాలుగు వేల ఎస్ ఎఫ్ టి లో పనులు చేయించి రెండు స్లాబులు పూర్తి చేశారు. చేసిన 60 శాతం పనులకు 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ కు పార్ట్ బిల్లుగా 15 లక్షలు ఇచ్చింది. రూ. 35 లక్షలు పెండింగ్లో పెట్టింది. ఆ వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆపేశారు. తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాత భవన నిర్మాణాలన్నీ ఆపివేయాలని ఆదేశించింది. అక్కడ నుంచి ఐదేళ్లపాటు భవన నిర్మాణం ఆగింది. అసంపూర్తిగా పనులు ఆగిపోవడం వల్ల ఎండకు ఎండి.. వానకు తడవడం, చుట్టూ ఉన్న చెట్ల ఆకులన్నీ స్లాబు పైన పడిపోయి నీరు నిలిచిపోవడం, రావి చెట్లు మొలవడం వంటివి జరిగాయి.

పెంకులు పోయి రేకులు వచ్చే...

కొత్త భవనం పనులు సగంలోని ఆగిపోవడంతో అధికారులు చేసేది లేక పాత భవనంలోని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. నలుగురు ఎమ్మార్వోలు వచ్చారు వెళ్లిపోయారు. వర్షం పడితే మొత్తం కారిపోతుండటంతో ఇప్పుడున్న తహసిల్దార్ కట్టా వెంకట శివయ్య స్పందించారు. హెచ్ సి ఎల్ కంపెనీ సహకారంతో 5 లక్షలు ఖర్చుపెట్టి పాత పెంకులు తీసేసి కొత్తగా పిఎంజి రేకులు వేయించారు. ఎమ్మార్వో కార్యాలయ గదికి నూతన హంగులు చేశారు. పైనుంచి వాన పడే పరిస్థితి లేకపోయినా రోడ్డుపై నీరంతా కార్యాలయం లోపలికి వచ్చేస్తోందని చెబుతున్నారు. కొత్త భవనం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే రెవెన్యూ అధికారులు, సిబ్బంది తోపాటు ప్రజల సమస్యలు తీరతాయని అంటున్నారు.

ఆగిపోయిన రెవెన్యూ కార్యాలయ భవన సముదాయం

ఎమ్మెల్యే స్పందించాలి...

సగంలో నిలిచిపోయిన రెవెన్యూ కార్యాలయ నిర్మాణ పనులు పూర్తి చేయించడానికి ఎమ్మెల్యే యార్లగడ్డ స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డు విస్తరణ పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే, నడిబొడ్డున ఉన్న రెవెన్యూ కార్యాలయం వైపు చూడాలని అంటున్నారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి, మండల వెంకటకృష్ణా రావుకు అవనిగడ్డ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సోమవారం వంతెన సెంటర్లో ఉన్న వెంకట కృష్ణారావు విగ్రహానికి ఆ సంఘం నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. వెంకటకష్ణారావు శతజయంతి కమిటీ గాంధీ క్షేత్రం కష్ణారావు అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు వెంకటేశ్వరరావు, టిడిపి నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఘంటసాల రాజమో హన్రావు, వాసవి అమ్మవారి ఆలయ నిర్మాణ అధ్యక్షులు అద్దెపల్లి నాంచారయ్య, ప్రధాన కార్యదర్శి వేముల నాంచారయ్య, కోశాధికారి నంబూరి సుబ్ర హ్మణ్యం, కూరపాటి వేణుగోపాలరావు పాల్గొన్నారు

ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆంధ్ర లయోల కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, విజయవాడ వారు ఈ నెల 20 తేదీన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ 2025 ను ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థులకు కలిపి నిర్వహించారు. ఈ ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు ఏ.ఏ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతి అంశంలో పాల్గొని ప్రధమ, ద్వితీయ మరియు తతీయ బహుమతులు సాధించారు. ఇందులో భాగంగా పేపర్ ప్రజెంటేషన్ లో మెకానికల్ విద్యార్థులైనా బి.ఆర్.వల్లభ రెడ్డి, వి.రుత్విక్ లకు మొదటి బహుమతి, ఈ.సి.ఈ, సి.ఐ.ఓ.టి విద్యార్థులైనా ఐ.శివ కిషోర్, టి.ఎస్.ఎస్.సాయిలకు తతీయ బహుమతులు లభించాయి. పోస్టర్ ప్రజెంటేషన్ లో మెకానికల్ విద్యార్థులు కె.కె.ఈశ్వర్, ఎన్.హిమ వరుణ్ లకు ప్రధమ, పి.పి.శ్రీధర్, జి.అభిరాం లకు ద్వితీయ, బి.నాగ గౌతమ్, సి.హెచ్.కుమార్ సాయి లకు తతీయ, కంప్యూటర్ విద్యార్థులు ఎ.హేమ ప్రియ, సి.హెచ్.నేహా జాలాని లకు ద్వితీయ బహుమతులు లభించాయి. టెక్నికల్ క్విజ్ లో మెకానికల్ విద్యార్థులు బి.ఆర్.వల్లభ రెడ్డి, వి.రుత్విక్ లకు ప్రధమ, ఎ.ఎన్.భరత్, సి.హెచ్.రాజేష్ లకు తతీయ బహుమతులు లభించాయి. ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, చైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు వల్లూరుపల్లి, సెక్రటరీ, కరస్పాండెంట్ సత్యనారాయణరావు, కో సెక్రెటరీ, కరస్పాండెంట్ రామకష్ణ అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

మెడివ్యాలీ ఆసుపత్రి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్) : గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ పెట్టి ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న మెడివ్యాలీ నిర్వాహకులు పంచకర్ల కుటుంబీకులు అభినందనీయులని లాండ్ లార్డ్, సీనియర్ లయన్స నాయకులు నండూరి సత్య వేంకటేశ్వరశర్మ అన్నారు. సోమవారం శేరినరసన్నపాలెంలో ఇటీవల ప్రారంభించిన మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పిజియో థెరపీ వింగ్‌ను సత్య వేంకటేశ్వర శర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కట్టడం ద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందన్నారు. స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ పిజీయో థెరపీ హాస్పటల్లోనే కాకుండా పేషెంట్ దగ్గరకు వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా మెడివ్యాలీ మేనేజింగ్ డైరెక్టర్, లయన్స క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ పంచకర్ల చక్రవర్తిని అభినందించారు. మెడి వ్యాలీ డైరెక్టర్ డాక్టర్ సుధా , లయన్స క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ మరీదు మాధవీ లత, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, మోదుగు భాను సుందర కుమార్, యలమంచిలి శ్రీ రామ చంద్ర మూర్తి, తవ్వా రాంబా బు, అడపా దేవుల బాబు, లయన్స నాయకులు చల సాని వేంకటేశ్వరరావు, కళ్లేపల్లి నారాయణరావు, కల పాల రంగారావు, అక్కినేని రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

వరి పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులు డ్రోన్ వ్యవసాయం చేయాలని కృషి విజ్ఞాన శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ సుధా రాణి అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలం లోని పలు ప్రాంతా ల్లో వరి పంటలను పరిశీలించారు. అనంతరం పమిడిముక్కల రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ వరిలో ఆకుముడత తెగులు రాకుండా ముందును వాడాలని సూచించారు. అధిక మోతాదులలో యూరియా వాడరాదన్నారు. అనంతరం రైతులకు పంట సాగులో మెలకువలను తెలియజేశారు. రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : దళితుల శ్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని కోరుతూ దళిత నాయకులు సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం ఎదురుగా దళిత సమాధుల సాధన కమిటి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాధన కమిటి, దళిత నాయకులు కంచర్ల సుధాకర్ మాట్లాడుతూ దళితులకు స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందన్నారు. అనంతరం ఆర్‌డివో కార్యాలయం ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. పాస్టర్ జడ జానన్న, కొదమల గంగాధరరావు, వేశపోగు యేసయ్య, వేమూరి సుజాత, ప్రశాంత్, మామిళ్ళ ఏలిషా, మణిక్యాలరావు, సుందరయ్య పాల్గొన్నారు.

రియల్, ఐటి అభివృద్ధితోనే పురోభివృద్ధి : నర్రా

ప్రజాశక్తి.-గన్నవరం : రాష్ట్ర రాజధాని అమరావతి దేశంలోనే అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటిగా పేరు సంపాదించుకుందని ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నర్రా నారాయణ చెప్పారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధాని అభివద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సైతం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో నూతన రాజధాని నిర్మాణం శరవేగంగా ముందుకు కొనసాగుతోందని చెప్పారు. అమరావతి రాజధాని ఏర్పాటులో విజయవాడ, గుంటూరు నగరాలు అభివృద్ధి అత్యంత కీలకమైనదన్నారు. ఈ రెండు జంట నగరాలు అబివృవద్ధితోనే అమరావతి అభివద్ధి చేయడంలో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అదేవిధంగా గన్నవరం కూడా రియల్ ఎస్టేట్ రంగంలో స్పీడుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

వెంట్రప్రగడ స్టేషన్‌లో రైలు ఆపాలని వినతి

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : మండలంలోని వెంట్రప్రగడ రైల్వే స్టేషన్‌లో గుంటూరు నుండి నరసాపూర్ వెళ్ళు రైలు ఆపుదల చేసేందుకు సహకరించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిని మండలంలోని వింజనంపాడు గ్రామస్తులు విజయవాడలో ప్రత్యక్షంగా కలిసి వినతి పత్రం అంవించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు పెద్దిబోయిన వెంకటేశ్వరరావు (బాబ్జి), డొక్కు సాంబశివరావు, కంకిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వడ్డీ జీవ, జనసేన పార్టీ విజయవాడ నాయకులు చొప్పవరపు రాంబాబు పాల్గొన్నారు.

కృష్ణ ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పామర్రు: విజయవాడలోని మాచవరంలోని దశ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు సోడిశెట్టి కృష్ణ ప్రసాద్‌కు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం అభినందన సభలో అయన్ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని గురువింద పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం కిషోర బాలబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. స్వస్థ నారి స్వసక్తి పరివార్ ప్రోగ్రాంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి ఉదయ భాస్కర్ పర్యవేక్షణలో డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో గ్రామంలోని 85 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ పరీక్షలు, టీబీ పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సూపర్వైజర్ ఎమ్.రోహిణి, ఏఎన్ఎంలు డి నాగరాణి, కే ఇందిరా దేవి, సిహెచ్ శైలజ, ఎం ఎల్ హెచ్ పి రత్నశ్రీ,ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని వీరంకులాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సైరా కార్టూన్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని అలినాకిపాలెంలో స్వస్తినారి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఎం ఝాన్సీ, సర్పంచ్ మీర్జా జానాబ్ సుల్తానా బేగం, కృష్ణమోహన్, స్థానిక ఏఎన్ఎం విన్నకోట వసంత పాల్గొన్నారు.

యుకె డిప్యూటీ హైకమిషనర్‌కు స్వాగతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పున్నమి ఘాట్‌లో జరిగిన విజయవాడ ఉత్సవ్ 2025 ప్రారంభోత్సవ వేడుక ల్లో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్‌లో కలిశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు అరసవిల్లి అరవింద్ స్వాగతం పలికారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని అక్కపాలెం, రోలుపడి, సూరవ రం గ్రామాల్లో సోమవారం జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక కార్యక్రమంలో భాగంగా పశువు లకు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి నిరోధానికి పశువులకు తప్పక ఈ టీకాలు వేయించాలని ప్రత్యేకాధికారిణి తనూజ కోరారు. పశు వైద్యాధికారులు అభిలాష్, శ్వేత, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటి గోడ కూలి నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పట్టణంలోని శాంతి నగర్‌లో సోమవారం తెల్లవారు జామున ఇంటి గోడ కూలిన సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 7వ వార్డు పరిధిలోని నర్సరీ రోడ్డులోని ఒక పూరింటి లో ముసలం పుల్లయ్య కుటుంబంతో కలిసి అద్దె కు ఉంటున్నాడు. ఆయన ప్రతి రోజు సైకిల్ పై దుప్పట్ల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి ఇంటి గోడ నాని సోమవా రం తెలవారు జమునా కుప్పకూలి గాఢ నిద్రలో ఉన్న పుల్లయ్య, భార్య నాగమణి, కొడుకు, కుమార్తెలపై పడటంతో వారికి తీవ్ర గాయాల య్యాయి. చుట్టుపక్కల వారు గమనించి 108 వాహనంలో వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న కూతురు తలకు బలమైన గాయమవ్వడంతో మంగళగిరిలోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుల్లయ్య కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు తెదేపా నేతలు తాళ్ళూరి రామారావు, పర్వతం శ్రీనివా సరావు, పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఏం.తిరుపతిరావు, ప్రియానంద్ కుమార్ తదితరులు పరామర్శించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-విసన్నపేట:

ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రైవేటు కాలేజీ యాజమాన్యం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు మద్దతుగా సోమవారం విస్సన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, రాము, రైతు సంఘం నాయకులు గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్ధంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

ప్రజాశక్తి

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

దసరా మహోత్సవాలు ప్రారంభం

తొలి రోజు 51,480 మంది సందర్శకులు రాక

శ్రీ కనక దర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను సందర్శకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. తొలి రోజున 51,480 మంది దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. దర్శనానికి సరాసరిన 35 నిమిషాల సమయం పట్టింది. చిన్నారులు తప్పిపోకుండా 3,441 ట్యాగ్‌లు చిన్నపిల్లలకు వేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం నిర్వహించారు. 14,844 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. దాదాపు 4 వేలమంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, సిపి ఎస్.వి.రాజశేఖరబాబు, విఎంసి కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర, జెసి ఎస్.ఇలక్కియ, ఆర్‌డిఒ కావూరి చైతన్య తదితరులు వివిధ ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించారు. అన్న ప్రసాద కేంద్రం, వైద్య శిబిరాలను తనిఖీ చేశారు. దసరా ఉత్సవాల్లో తొలిరోజు సాయంత్రానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల రూపంలో సుమారు రూ.22.72 లక్షల ఆదాయం వచ్చింది.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఉత్సవాలను ప్రారంభిస్తున్న వెంకయ్యనాయుడు

క్రాకర్ షో, హెలీ రైడ్

ఘనంగా విజయవాడ ఉత్సవ్ ప్రారంభం

ఘంటసాల కళాశాలలో నృత్య ప్రదర్శనలు

సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో 'ఒకే నగరం – ఒకటే సంబరం' అనే నినాదంతో చేపట్టిన విజయవాడ ఉత్సవ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలను పున్నమి ఘాట్లో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రారంభించారు.

(పూర్తి వివరాలులో పలి పేజీల్లో)

పర్యాటకంపై నిర్లక్ష్యం !

వార్త 2లో

నేటి అలంకరణ

వ్యవసాయ విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్. కే ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల కళాశాల నుంచి విచ్చేసినటువంటి విద్యార్థులకు మొదటి రోజున ఓరియంటేషన్ శిక్షణను కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త డాక్టర్ ఎం రవి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం రవి కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం 17 వారాల పాటు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు దత్తత గ్రామాలలో వ్యవసాయ కళాశాల, బాపట్ల చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామాలలో నివసించి రైతులతో మమేకమై వారి యొక్క స్థితిగతులు, రైతులు వ్యవసాయంలో పాటించే సాంకేతికత, నీటి మరియు ఎరువుల యాజమాన్య పద్ధతులు, పంటల సరళి, గ్రామాల స్థితిగతులపై అవగాహన, పరిశోధన క్షేత్రాల్లో జరిగే వివిధ రకాల పరిశీలనను గురించి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం ఇన్చార్జ్ అయినటువంటి డాక్టర్. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన రైతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, తెలుసుకోవచ్చునని విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు మరియు విద్యార్థులు నేరుగా రైతులు అవలంబిస్తున్న పంటలు వాటిలో పాటిస్తున్న యాజమాన్య పద్ధతులు గురించి తెలుసుకొని ఆ పద్ధతులకు అణువుగా ఉన్నటువంటి సాంకేతిక పద్ధతులను అందించవచ్చునని తెలిపారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ ప్రదర్శన క్షేత్రాలైనటువంటి గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, వరి విత్తనోత్పత్తి, క్షేత్రం అజల్ల తయారీ, పుట్టగొడుగుల పెంపకం, షెడ్ నెట్ వంటి వాటి మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వివిధ విభాగాల శాస్త్రవేత్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ లక్ష్మీ కళ మరియు 22 మంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల కోసం ఎదురుచూపు

సచివాలయాల చుట్టూ వద్దులు ప్రదక్షిణలు

ప్రజాశక్తి - వీరులపాడు : సామాజిక ఎన్టీఆర్ పెన్షన్స్ భాగంగా వద్దులు వితంతులు లకు నెలకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్ పేదలకు వారి అవసరాలకు ఉపయోగపడుతుంది వీరంతా ప్రతినెల 1వ తేదీ వచ్చే పెన్షన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 15 నెలల నుండి కొత్త పెన్షన్ మంజూరు చేయలేదు . దీంతో మండలంలోని వేలాదిమంది వద్దులు వితంతులు వికలాంగులు పెన్షన్ అందక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటయ్యాక కొత్త పింఛన్ల కోసం వితంతులు, వద్దులు, వికలాంగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అక్టోబర్లో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని పాలకులు ప్రకటన చేస్తున్నారు. వారి ప్రకటన కాగితాలకే పరిమిత అని లబ్ధిదారులు వాపోతున్నారు. విజయదశమి కైనా పండగ ఖర్చులకి పెన్షన్ మంజూరు అయితే వారి అవసరాల కొంత ఉపయోగం ఉంటుందని పేదల భావిస్తున్నారు.ఈ ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు తీసుకోవడానికి కూడా ముందుకు రాకపోవడంతో అక్టోబర్ నెలలో కూడా పెన్షన్లు మంజూరు కావని లబ్ధిదారులు వాపోతున్నారు. వద్దులు భర్త చనిపోయిన వారు సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్ మంజూరు కాలేదని ఆవేద వ్యక్తం చేస్తున్నారు భర్త చనిపోతే ఆ కుటుంబంలో భార్యకు పెన్షన్ అందజేస్తున్నారు కానీ కొత్త వారికి పెన్షన్ మంజూరు కావడం లేదు

50 ఏళ్లకే పెన్షన్ హామీ గాలికి

గత ఎన్నికల్లో బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ మంజూరు చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన హామీ గాలికి వదిలేసినట్లు అని బీసీ వర్గాలు బహటంగానే విమర్శిస్తున్నారు . బీసీలకు సమ న్యాయం చేస్తామని హామీ ఎటు పోయిందని ఆ వర్గాల వారు అడుగుతున్నారు కొత్త పెన్షన్లు లేవు 50 ఏళ్లకే పెన్షన్ ఆడబిడ్డ నిధి.నిరుద్యోగ భతి.తదితర రకాల ఫండ్స్ ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా కూటమి పాలకులు స్పందించి వద్దులు వితంతులకు వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని మండల ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు

కంచికచర్లలో దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం కంచికచర్ల మండలం లో ఘనంగా ప్రారంభించారు. స్థానిక వసంత కాలనీలో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహానికి బాలా త్రిపుర సుందరి గా అలంకారించారు.పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో పందిళ్ళు వేసి దేవతా విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. మహాలక్ష్మి దేవాలయం, శివసాయి క్షేత్రం, కన్యకా పరమేశ్వరి ఆలయం, తదితర దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి. దేవతా విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఎంతో వైభవోపేతముగా ప్రారంభించారు. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బాల వీర మణికంఠ అమ్మవారికి అర్చనాది కైంకర్యములు నిర్వహించినారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కే సాంబశివరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్ తెలిపారు. వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో దేవీ నవరాత్రులు పురస్కరించుకొని సోమవారం మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారిని జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్సీపి కన్వీరు నాగేశ్వరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, బూడిద నరసింహారావు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి రూప్లానాయక్, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని మద్దిరాల లక్ష్మీకాంతమ్మ భర్త: మద్దిరాల వెంకటేశ్వరరావు, వయస్సు: 38 సం॥, నివాసం: రాజుపేట గ్రామం, తిరువూరు మండలం, యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి : కృష్ణడి, తిరువూరు సబుడి, తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయితీ ఇలాకా, రాజుపేట రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటి, నా పుర్వార్జితమైనటువంటి, నా తండ్రి గారి మరణానంతరము నేను నా సోదరీమణులు మూవాణిగా పంచుకోగా నా వాటాకు రాబడినటువంటి ఆ తదాది నేటి వరకు శాంతియుత అవిచ్ఛిన్నమైన స్వాధీనాభువ సర్వ సంపూర్ణమైన యాజమాన్యపు హక్కు భుక్తములు కలిగియుండి ఇతరుకెవ్వరకూ ఏ విధమైన తనఖా క్రయం హామీ జప్తు ఛార్జి వగైరా అన్యాక్రాంతములు చేసియుండలేదనిన్నీ, ఈ స్థిరాస్థిని బైండు హామి బాకీలు గాని, ప్రాంసరీ నోటు బాకీలుగానీ, శిస్తు బకాయిలు గానీ చెల్లదగు కోర్టు జప్తులుగానీ, జాయింట్ భాగలబ్ధ తగాయిదాయిలుగానీ మైనరు, మనోవర్తి, వారసత్వ తగాదాయిలుగా గానీ లేనటువంటిన్నీ, నిర్వివాదమైప నిష్పేచీయైన స్తిరాస్థియని మిమ్ము నమ్మించినటువంటి, **డాక్యుమెంట్ నెం.2315/2016** ఆర్.ఎస్. నెం.127/5 దాఖలు య.0.03 సెంట్లకు సరియైన 145.2 చ॥గ॥ లకు సరియైన 121.38 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : నీకును పెరుమాళ్ళ నిరంజన్‌కు జాయింట్‌గా ఉన్న (6 అడుగుల వెడల్పు గల దాని) (39.6 అడుగులు) **దక్షిణము:**శీలం సత్యవతి గారి ఇల్లు (36.10అడుగులు), **పడమర:**పెందుర్తి దయామణి గారి ఖాళీ స్థలం (34అడుగులు), **ఉత్తరం:**పెందుర్తి దయామణి గారి ఖాళీ స్థలం (34.6 అడుగులు).

గంద్ర దీనదయాళ్, అడ్వకేట్ & నోటరీ
సత్తుపల్లి, ఖమ్మం జిలా, సెల్ :9848578963

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్. నెం. 243/2023

బిట్వీన్:
అనుబోతుల వెంకటరామిరెడ్డి ....వాది
వర్సెస్
యెర్రపోతు పందుబాబు, తండ్రి : నాంచారయ్య, నివాసం : పొట్లపాడు గ్రామం, ఉయ్యూరు మండలం – 522 614 .... ప్రతివాది

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 26-9-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ అక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 26-9-2025

కొప్పుల రామిరెడ్డి
వాది తరఫు న్యాయవాది,
పిడుగురాళ్ళ. సెల్ : 9985910068

పర్యాటకంపై నిర్లక్ష్యం !

- అభివృద్ధికి నోచని బీచ్‌లు
- కనీస మౌలిక వసతులు కరువు
- పిపిపి విధానంలో అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగా మారుతున్నాయి. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి)లో బీచ్‌లు అభివృద్ధి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం... పర్యాటక ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తోంది. కనీస మౌలిక వసతులకు నిధులు కేటాయించకపోవడంతో బీచ్‌లకు వచ్చిన పర్యాటకులు సముద్రతీరంగా తీవ్ర అసౌకర్యానికి గురవ్వాల్సి వస్తోంది.

బీచ్‌లు నిర్లక్ష్యం

111 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతంలో మచిలీపట్నం మండలం మంగినపూడి వద్ద, కోడూరు మండలం హంసలదీవి వద్ద రెండు బీచ్‌లు ఉన్నాయి. ఈ రెండు బీచ్‌లను నెలకు సగటున 55 వేల మంది పర్యాటకులు వస్తారు. మంగినపూడి బీచ్‌కు రోజుకు సగటున 600 మంది, శని, ఆదివారాల్లో 4 వేల నుంచి ఐదు వేల మంది వరకు పర్యాటకులు వస్తారు. ప్రణాళికలు రూపొందించి కేంద్రం నుంచి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి మంగినపూడి, హంసలదీవి బీచ్‌లను అభివృద్ధి చేస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మూడేళ్ల క్రితం ప్రకటించారు. కూటమి ప్రభుత్వం కూడా ఈ బీచ్‌లను అభివృద్ధి చేస్తామని చెబుతోంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీచ్‌లో కనీస వసతులకు పైసా విదల్చలేదు. సముద్ర స్నానం చేసిన వారు దుస్తులు మార్చుకునే ప్రత్యేక గదులు లేక



పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యాటకులు అత్యధిక సంఖ్యలో వచ్చే మంగినపూడి బీచ్‌లో రిసార్టులు, సముద్రంలో ఉప్పునీటి స్నానాలు ఆచరించిన తర్వాత మంచినీరుతో షవర్ బాత్ చేయడానికి గదులు, ఈతకొలను, ఎడ్వంచర్ స్పోర్ట్స్ కోర్టులు ఏర్పాటు చేయడానికి రూ.65 లక్షలతో ప్రణాళికలు రూపొందించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరగా పిపిపి పద్ధతిలో బీచ్‌లను అభివృద్ధి చేస్తామని చెబుతోంది. ఈనేపథ్యంలోనే ప్రయివేటు పర్యాటక సంస్థల ప్రతినిధులు బీచ్‌ను సందర్శిస్తున్నారు. ప్రయివేటు సంస్థలు బీచ్ అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం కేటాయించే భూములపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

మంగినపూడిలో 80 ఎకరాలు

మంగినపూడి బీచ్ సమీపంలో ప్రభుత్వ భూములు 80 ఎకరాలను గుర్తించారు. ఇటీవల కాలంలో ప్రయివేటు సంస్థల ప్రతినిధులు ఈ బీచ్‌ను సందర్శించడం చర్చనీయాంశమైంది. పర్యాటక కేంద్రాల అభివృద్ధి పేరుతో ఈ భూములను ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తారనే చర్చ జరుగుతోంది.

పేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ కాపురస్థులు సూరి పోగు కుమారి (పాత పేరు), గుండెమడుగుల ఇమ్మానుయేల్ కుమారి (కొత్త పేరు). భర్త ఇంటి పేరు సూరిపోగు కుమారి, తండ్రి ఇంటి పేరు "గుండె మడుగుల ఇమ్మానుయేల్ కుమారి" గా కొత్త ఇంటి పేరు ఆధార్ నందు నమోదు చేయుట కొరకు గాను, కావున యావన్మంది ప్రజలు "గుండెమడుగుల ఇమ్మానుయేల్ కుమారి" గా గుర్తించి పిలవగలరని తెలియచేయటమైనది. సెల్ నెం. 6305447991.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT NANDIGAMA
M.V.O.P.No.51/2024

BETWEEN:
Simmasarthi Achaiah. Petitioner
And
P. Siva Krishna and others .Respondents
TO,
Respondent No.2.
Posiri Nirmala W/o Srinivas Goud, Hindu, age 49 years, Owner of the Lorry TS 15 UD 0766, Door No. 11-160, Shanthi Nagar, Patancheru Mandal, Sangareddy District, Pin- 502319.

Please take notice that the above named petitioners got filed the above M.V.O.P., for compensation against you and others and the same stands posted to 08.10.2025. for your appearance. Therefore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-KONKIMALL KRISHNA RAO,
ADVOCATE- JAGGAIAHPET
9848274420.

NANDIGAMA MUNICIPALITY

'e' Procurement Tender Notice Roc No: 255/2025/E1.Dt:22.09.2025

Sl.No	Name of the Work	Grant	Estimate Amount
1	Supply and Delivery of Conservancy items 60 liters Plastic Bins as per the below mentioned specifications, Whistles etc.. for Public Health section for improvement of Sanitation works NandigamaMunicipality 2025	General Funds	Rs.5,00,000/-

Note: All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms No.94, Dt.01.07.2003 I & CAD) Further details can be seen @ 'e' procurement market place @ www.tender.apeprocurement.gov.in
Download of bid documents starts from : 23.09.2025@11.00 A.M
Last Date /time for receipt of tenders on 01.10.2025 @11.00 A.M
Bid Closing on 01.10.2025 @ 5.00P.M
Contact No: 9490781856, 8341509213

Sd/-G.Lovaraju, Commissioner
Nandigama Municipality, Ntr district, AP

అర్జీదారులకు తక్షణ పరిష్కారం చూపాలి : డిఆర్ఓ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం కార్యక్రమంలో అర్జీదారులు విన్నవించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు హాలులో కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఇంచార్జ్ హౌసింగ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజుతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగును, రైతాంగాన్ని రక్షించాలి : రైతు సంఘం

సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగును, రైతాంగాన్ని రక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆద్వర్యంలో అర్జీ సమర్పించారు. ఆక్వా రంగాన్ని వ్యవసాయంగా గుర్తించి, భీమా పథకాన్ని వర్తింప చేయాలి. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలన్నారు.

మధ్యాహ్నన భోజన పథకం కార్మికులు బిల్లులు, జీతాలు చెల్లించాలి

మొవ్వ జూనియర్ కాలేజీ మధ్యాహ్నన భోజన పథకం కార్మికులు బిల్లులు, జీతాలు చెల్లించాలాని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆద్వర్యంలో స్పందనలో అర్జీ సమర్పించారు. 2025 జనవరి 4వ తేదీ నుండి మొవ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వండి పెడుతున్న భోజన బిల్లులు- జీతాలు ప్రభుత్వం ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. దీంతో కార్మికులంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు పి.ధనశ్రీ, సి హెచ్ జయరావు, కార్మికులు పి.నాగలక్ష్మి, బి.నాగలక్ష్మి, ఏ.కుమారి లు ఉన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

ప్రేమ్‌రాజ్ మృతదేహం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి వద్ద ఆగి ఉన్న లారీని స్కూటీపై వెళ్తున్న పాస్టర్ ఢీకొని మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం మచిలీపట్నం మండలం బుద్దాయిపాలెంకు చెందిన పాస్టర్ ప్రేమ్ రాజ్ ఆదివారం సాయంత్రం భార్య, కుమార్తె తో కలిసి బాపట్లజిల్లా లోని మోర్తోట గ్రామంలో దేవుని వాక్య పరిచర్య చేసి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ నేపథ్యంలో లంకపల్లి వద్ద టిప్పర్ లారీ సాంకేతిక సమస్యతో ఆగి ఉండడంతో ఈ విషయాన్ని గమనించకుండా స్కూటీపై వెళ్తున్న పాస్టర్ ప్రేమ్ రాజ్ వెనుక నుంచి లారీని ఢీ కొట్టడంతో చాతి దగ్గర తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మతి చెందాడు. భార్య, కుమార్తెకు ఎలాంటి గాయాలు కాలేదు. ఘంటసాల ఎస్ఐ ప్రతాపరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైతుల వద్దకే ఎరువులు తీసుకెళతాం

- వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఎన్. పద్మావతి
- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో రైతుల వద్దకి ఎరువులు తీసుకువెళ్లి పంపిణీ చేసే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఎన్ పద్మావతి తెలిపారు. ప్రజాశక్తి వార్తాపత్రిక లో వచ్చిన “సొసైటి దూరం.. రవాణా భారం” అని వెలువడిన కథనంపై ఆమె స్పందించారు. గన్నవరం మండలంలో ఏప్రిల్1 నుండి ఇప్పటివరకు 1095 మెట్రిక్ టన్నులు యూరియాను రైతులకు సరఫరా చేశామన్నారు. పిఏసిఎస్‌ల ద్వారా 552 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ ద్వారా 530 మెట్రిక్ టన్నులు రైతులకు అందించామన్నారు. ఆర్ ఎస్ కె ల ద్వారా 12 మెట్రిక్ టన్నులు ఇచ్చామన్నారు. అలాగే బుద్ధవరం పిఎసిఎస్ కు వచ్చిన యూరియాలో 10 మెట్రిక్ టన్నులు దావాజీ గూడెం గ్రామం లో పంపిణీ చేసినట్లు తెలిపారు. పిఎసిఎస్ బీబీ గూడెం కు వచ్చిన యూరియా లో 10 మెట్రిక్ టన్నులు చిక్కవరం గ్రామ రైతులకు ఇచ్చామన్నారు.

అవసరమైనంత యూరియా అందిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని పురుషోత్తపట్నంలోని యూరియా సరఫరా ఇఫ్కో గిడ్డంగిని సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు వరి పంటకు రెండు సార్లు యూరియా వేసామని ఇంకా మూడో డోసుకు యూరియా అవసరముందని, దసరా పండుగ అయిన తర్వాత యూరియా అందజేస్తే బాగుంటుందని రైతులు జిల్లా కలెక్టర్ దష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో యూరియాను తప్పకుండా సరఫరా చేస్తామని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గన్నవరం తహసిల్దారు శివయ్య పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

నేడు ,రేపు విజయవాడలో లోక్‌సభ కమిటీ సమావేశాలు : ఎంపి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : లోక్‌సభా సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ సమావేశాలు విజయవాడలో సెప్టెంబర్ 23, 24 తేదిలలో జరగనున్నాయని కమిటీకి చైర్మన్ గా వ్యవహారిస్తున్న మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి కమిటీ సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 12 మంది ఎంపీ లు హాజరు కానున్నారని అయన తెలిపారు.ఈ సమావేశాలకు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సహా ప్రముఖ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్ లు హాజరవు తున్నారని, ఈ సమావేశాలలో బ్యాంకులకు సంబందించిన వివిధ విషయాలపై లోతైన చర్చలు, పరిష్కార మార్గాలు కోసం చర్చలు ఉంటాయని ఎంపి బాలశౌరి తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులు, విఆర్ఎల ధర్నా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆద్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జె ఏ సి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ద్వంద వైఖరి ప్రదర్శిస్తుం దన్నారు. గెలవకముందు విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చాక పట్టింకోవట్లేదన్నారు. జిపిఎఫ్ పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు విడుదల చేయాలని కోరారు. జేఏసీ చైర్మన్ బి. శ్రీనివాసరావు, కన్వీనర్ వి. అంకబాబు, ఎల్. రామ్మోహన్రావు, పి. డేవిడ్ రాజు, ఎ. రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

విఆర్ఎల ధర్నా : గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని గ్రామ రెవిన్యూ సహాయకులు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ రెవిన్యూ సహాయకుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో సోమవారం విఆర్ఎలు కలెక్టరేట్ ధర్నా చౌక్లో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్ర శేఖర రావు కి వినతి పత్రం అందజేశారు. అధ్యక్షులు బొడ్డు వెంకటరత్నం, కార్యదర్శి చాట్ల రమేష్, ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, జ్యోతి, కె. మహేష్, పి. వీర వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రసన్న పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఎలు

దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు, పెనమలూరు మండల పరిది లో ఇటీవల సంభవించిన భారీ ఈదురు గాలుల వల్ల నష్టపోయిన పంట పొలాలను కంకిపాడు హార్టికల్చర్ అధికారి ఈ. హర్చంద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పెనమలూరు, పొరంకి, ఈడుపుగళ్ళు, ప్రొద్దుటూరు, దావులూరు తదితర గ్రామాలలో రైతులతో మాట్లాడి పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ముఖ్యంగా అరట పంటకు సుమారు 90 ఎకరాల వరకు నష్టం జరిగినట్లు గుర్తించారు. పంటలకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి, పైఅధికారులకు నివేదన అందజేస్తామని వివరించారు.

రోడ్డుపై నిలిచిన నీరు

వర్షం పడిందా.. రోడ్డంతా చెరువే...

ప్రజాశక్తి.-గన్నవరం : కోట్ల రూపాయలతో ఆధునిక అపార్ట్మెంట్లు కడతారు. కానీ వర్షం పడితే నీళ్లు పోయే డ్రైనేజీ మాత్రం మర్చిపోతారు. ఇది కేసరపల్లి పంచాయతీ పరిధిలో హెచ్సీఎల్ ఎదురుగా ఆధునిక భవన సముదాయం వద్ద నెలకొన్న పరిస్థితి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నీరంతా రోడ్డుపై నిలిచిపోయి చెరువుల మారిపోయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : బాపుల పాడు మండలం బండారు గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వర్షాల కారణంగా మురుగు కాలవల్లో నిరంత రోడ్లపైకి వస్తుందని, ఇళ్లలో మురుగు బయటకు పోయే పరిస్థితి లేదని మహిళలు చెప్పారు. మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. బర్రె సునీత, పీక ఆదిమా, కుమారి, బర్రె సాంబయ్య, సిపిఎం పార్టీ నాయకుడు బర్రె లెనిన్ పాల్గొన్నారు.

గీతాంజలి శర్మ గొప్ప కార్యశీలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లాలో ప్రతి పనిని ఎంతో అంకిత భావంతో నెరవేర్చారని, అప్పగించిన పనిని నెరవేర్చడంలో గొప్ప కార్యశీలి అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గీతాంజలి శర్మకు జిల్లాలో చేసిన విశిష్ట సేవలకు గాను కృష్ణాజిల్లా తరపున సోమవారం రాత్రి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కృష్ణా జేసీగా ఆమె అందించిన విశిష్ఠ సేవలను కొనియాడారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావుతో పాటు కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూర్వ జేసీ సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో సున్నితమైన, పెద్ద నియోజకవర్గమైన గన్నవరం రిటర్నింగ్ అధికారిగా, ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం లోనూ, బుడమేరు వరదలు ఎదుర్కోవడం, ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా చేపట్టటం, మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ, రీసర్వే వంటి విధులు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో పనిచేసిన క్రమంలో ప్రతి అధికారి, ఉద్యోగి నుంచి ఎంతో సహకారం పొందానని అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గుడివాడ, ఉయ్యూరు, బందరు ఆర్డీవోలు జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, కే స్వాతి, సర్వే ఏడి జోషిలా, డీఆర్డిఏ పీడీ హరిహరనాథ్, పర్యాటక శాఖ జిఎం రామలక్ష్మణరావు, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, పూర్వ జేసీతో పని చేసిన నాటి అనుభూతులను ఈ సందర్భంగా పంచుకున్నారు.

గీతాంజలి శర్మకు జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్, అధికారులు

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలపై 25న ‘చలో విజయవాడ’

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బాధితులు సమస్యలపై ఈనెల 25 తేదీ గురువారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి చీకటి రాజేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం పూలే విజ్ఞాన కేంద్రం లో బుర్ర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ ఎస్టీల సంక్షేమం కొరకు తీసుకున్న నిర్ణయాలు అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని మండలాల్లో కమిటీలు వేయాలని, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా దళితుల్లో చైతన్యం తీసుకురావాలని, రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు నిర్వహించాలని, జిల్లాలో అనేక మండలాల్లో స్మశాన భూములు లేక దళిత వాడల్లో రోడ్ల పక్కన కాలువ గట్ల పక్కన ఖననం చేయడం జరుగుతుందని ప్రభుత్వం దీనిపై స్పందించాలన్నారు. కలపాల రవి, దాసు, తిరుపతయ్య, ఆనంద్ బెనర్జీ, పేటిటి రాజు శరత్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు ప్రారంభం

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ, సిటీ, అర్బన్ : విజయవాడ శ్రీ కనక దర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాల సందర్భంగా తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను సందర్శకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. తొలి రోజున 51,480 మంది దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. దర్శనానికి సరాసరిన 35 నిముషాల సమయం పట్టింది. చిన్నారులు తప్పిపోకుండా 3,441 ట్యాగ్‌లు చిన్నపిల్లలకు వేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం నిర్వహించారు. 14,844 మంది అన్న ప్రసాదం స్వీకరించారు.

పలువురు ప్రముఖుల సందర్శన

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. ప్రముఖులకు దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, దుర్గగుడి ఇఒ వీకే శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఎంఎల్‌సి కావలి గ్రీష్మ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు దర్శించుకున్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు మణిశర్మ తన బందంతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రజలకు శుభం కలగాలని, వర్షాలు సమద్ధిగా కురిసి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

పటిష్ట ఏర్పాట్లు : పలువురు మంత్రులు వెల్లడి

మీటియా పాయింట్ వద్ద మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ అందరికీ దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో ప్రజలు ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా దుర్గమ్మ దర్శనం చేసుకుని వెళుతున్నారని తెలిపారు. క్యూలైన్లన్నీ సజావుగా సాగుతున్నాయని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాని తెలిపారు. దాదాపు 4 వేల మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నారని చెప్పారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది సందర్శకుల సంఖ్య 20 లక్షల వరకు ఉండవచ్చన్నారు.

కలెక్టర్, విఎంసి కమిషనర్ విస్తృత తనిఖీలు

కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. వినాయకుని గుడి వద్ద క్యూలైన్ ప్రారంభం నుంచి చిన్న రాజగోపురం వరకు కాలినడకన సామాన్యుల క్యూలైన్ ద్వారా నడిచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినాయకుడి గుడి, విఎంసి పాయింట్, కేశఖండనశాల, సీతమ్మ వారి పాదాలు, పున్నమి ఘాట్, అన్న ప్రసాద కేంద్రం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వైద్య శిబిరాలలో చేసిన ఏర్పాట్లు కూడా తనిఖీ చేశారు. అలాగే క్యూలైన్లలో ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్‌డిఒ కావూరి చైతన్య తదితరులు సందర్శకులతో మాట్లాడారు. ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో విఎంసి చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు క్యూఆర్ కోడ్ ఉపయోగించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా సమయాలను కేటాయించినట్లు చెప్పారు.

రూ.22 లక్షల ఆదాయం

దసరా ఉత్సవాల్లో తొలిరోజు సాయంత్రానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల రూపంలో 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం వచ్చింది. రూ.300 టికెట్లు 3వేలు విక్రయించగా, రూ.9 లక్షల ఆదాయం వచ్చిందని, రూ.100 టికెట్లు 3,100 విక్రయంతో రూ.3.10 లక్షల ఆదాయం, రూ.15 విలువైన లడ్డులూ 10 వేలు విక్రయించగా రూ.1.50 క్షలు, రూ.100 విలువైన లడ్డు బాక్సులు 7,700 విక్రయంతో రూ.7.70 లక్షల ఆదాయం వచ్చింది. ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా రూ.38 వేలు, ప్రత్యేక చండీ హోమం ద్వారా రూ.4 వేలు, పరోక్ష ప్రత్యేక శ్రీచక్రనవార్చన నిర్వహణతో రూ.30 వేలు, ప్రత్యేక ఖడ్గమాలార్చాన ద్వారా రూ.20,464, కేశఖండన ద్వారా రూ.56,800 ఆదాయం వచ్చింది.

విజయవాడకు మరింత ప్రాధాన్యత

ఉత్సవ్ ప్రారంభంలో వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్: రాజధాని అమరావతితో విజయవాడ ప్రాధాన్యత మరింత పెరిగిందని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో 'ఒకే నగరం - ఒకటే సంబరం' అనే నినాదంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌ను ఆయన... మంత్రి నారా లోకేష్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయవాడ ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా కష్ణా నదీ తీరాన క్రాకర్ షోను తలకించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి వైభవం ప్రపంచానికి తెలియాలని, ప్రపంచపటంలో విజయవాడ, గుంటూరులతో కలిసిన అమరావతి నూతన వైభవం సంతరించుకోవాలని ఆకాంక్షించారు. అమత్ నగరాల్లో విజయవాడ అభివద్ధి చెందిందని చెప్పారు. కొండపావులూరులో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, సూరంపల్లిలో ప్లాస్టిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ సంస్థ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ప్రత్యేక దూరదర్శన్ కేంద్రం, రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసు, విజయవాడ విమానాశ్రయాన్ని అంతర్జాతీయంగా తీర్చిదిద్దడంతో పాటు టెర్మినల్ సామర్థ్యం పెంపు, ముక్త్యాల నుంచి విజయవాడ వరకూ బకింగ్ హాం కెనాల్ అభివద్ధి, గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం, మంగళగిరిలో ఎయిమ్స్... ఇవన్నీ విజయవాడ - అమరావతి - గుంటూరు అభివద్ధిని దష్టిలో పెట్టుకుని తీసుకున్న చొరవలేనని చెప్పారు. విజయవాడ ఘన చరిత్రను వెంకయ్యనాయుడు గుర్తు చేశారు.

పున్నమి ఘాట్లో అలరించిన క్రాకర్ షో

విజయవాడ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం పున్నమి ఘాట్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా కష్ణా నదీ తీరాన క్రాకర్ షో ఏర్పాటు చేశారు. ఈ షోను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, వసంత కష్ణ ప్రసాద్, సుజనా చౌదరి, తంగిరాల సౌమ్య, బోండా ఉమా, గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, వెనిగండ్ల రాము, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ తదితరులు తిలకరించారు. ఈ షో వీక్షకులతోపాటు ముఖ్యఅతిథులను అలరించింది. ముఖ్య అతిథులకు ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. పున్నమి ఘాట్లో దుర్గమ్మ ఆలయం రూపంలో వేసిన సెట్టింగ్ వేశారు.

విజయవాడ ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఐజిఎంసి స్టేడియంలో హెలీ రైడ్ ప్రారంభం

'విజయవాడ ఉత్సవ్'తో రాజధాని అమరావతికి మరింత గుర్తింపు తీసుకు వస్తుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ వేడుకల సందర్భంగా నగర ప్రజలకు, పర్యాటకులకు వినోదం, ఆకర్షణ కలిగించేలా విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో హెలికాప్టర్ రైడ్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి మంత్రి మండిపల్లి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, యువ నాయకులు కేశినేని వెంకట్, గద్దె క్రాంతి, బొండా సిద్ధార్ధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనం చేసుకున్న అనంతరం విజయవాడ ఉత్సవ్‌ను తిలకించి వెళ్లాలని సూచించారు.

అబ్బురపరిచిన కూచిపూడి నత్యం

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా మొదటిరోజు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు సంగీత కళాశాలలో సాయంత్రం 6 గంటలకు కూచిపూడి నత్య కార్యక్రమం కన్నుల పండువుగా సాగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్యాచార్య చింతా వెంకట శివ రామ కష్ణ కుమార్ వారి శిష్య బందం చే కూచిపూడి నత్య రవళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నత్య కళాకారులు చంద్రిక, సుప్రియ, యశస్వినీ, భార్గవి, చార్విశ్రీ, తుషార వెన్నెల, నిత్య లు ప్రదర్శించిన గణేష్ స్తుతి, గరుడ గమన,కష్ణం కలయసఖి, శ్రీ శారదాంబ, ఓం శర్వాణి కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు.

నేటి కార్యక్రమాలు (సాయంత్రం 6 గంటల నుండి)

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా మంగళవారం పున్నమి ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కళాశాలలో జరిగే కార్యక్రమ వివరాలను ఉత్సవ్ కమిటీ సభ్యులు అనిల్ సుంకర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి ఎగ్జిబిషన్ ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు.

పున్నమి ఘాట్లో

- కూచిపూడి శాస్త్రీయ ప్రదర్శన -కావ్య కంచర్ల, మానస శాస్త్రీయ ప్రదర్శన
- సరేగమ విన్నర్ వాగ్గేవి సంగీత ప్రదర్శన
- అభిజిత్ నెయిర్ లైవ్ ఫెర్ఫామెన్స్

తమ్ములపల్లి కళాక్షేత్రంలో

- అనూష నాయుడు బందంతో నత్య ప్రదర్శన
- తుషార పూర్ణ వల్లి శిష్య బందంతో సంగీత వాయిద్య ప్రదర్శన
- అనంతపురంకు చెందిన సి.రాముతో ఉరుములు ప్రదర్శన
- కాకినాడ మధవపట్నంకు చెందిన సి.తోట బాలకష్ణతో తోలు బొమ్మలాట ప్రదర్శన
- ఉషోదయ నాట్యమండి వారిచే భూకైలస్ పౌరాణిక నాటక ప్రదర్శన

ఘంటసాల సంగీత కళాశాలలో

- విజయవాడకు చెందిన కె.వాసుదేవరావు బృందంతో కూచిపూడి నత్య ప్రదర్శన, విజయకుమార్ కర్రసాము-కత్తి సాము ప్రదర్శన
- పామర్రుకు చెందిన ప్రగతి ఇన్ స్టిట్యూట్ వారిచే బందావన చెక్క భజన ప్రదర్శన
- విజయవాడకు చెందిన శైల శ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన
- తోలు బొమ్మలాట
- సాంఘిక నాటకం ప్రపంచతంత్రం (అండ్) పేగు రాసిన శాసనం.

ఉపరాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లాలో భారత ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంపూర్ణ పర్యవేక్షణ అధికారి, సిఆర్ పి ఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 24వ తేదిన నూతన ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ పర్యటన నేపథ్యంలో సోమవారం ఉదయం సిఆర్పిఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ డికే బాలాజీ, రాష్ట్ర ఇంటలిజెన్స్ భద్రత విభాగం డిఐ జి. హఫీజ్, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కె రెడ్డి లతో కలిసి గన్నవరం అంతర్జా తీయ విమానాశ్రయంలో సంబంధిత అధికారులతో ముందస్తు భద్రత ఏర్పాట్లపై (ఎఎస్ఎల్) సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదిన సాయంత్రం 4:20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, తదుపరి 5 గంటలకు విజయవాడకు చేరుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటారని, అనంతరం 5:40 గంటలకు పున్నమి ఘాటును సందర్శించి 7:20 గంటలకు బయలుదేరి తిరుపతికి వెళతారన్నారు. సమావేశంలో ఏఎస్ఎల్ అధికారి సిఆర్పిఎఫ్ కమాండెంట్ ధర్మ బీర్ జకర్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తేజ్ బహదూర్, డిపిఓ డాక్టర్ జె.అరుణ, డిఎస్ఓ మోహన్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

వెండి ఆభరణాలు బహూకరణ

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడిలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి 1,41,528 రూపాయల విలువ గల వెండి, బంగారు ఆభరణాలను కూచిపూడి గ్రామస్తులు భాగవతుల రామ తారకం ఇందిరాదేవి దంపతులు సోమవారం బహుకరించారు. అమ్మవారికి బంగారు ముక్కెర, 947 గ్రాముల బరువు గల వెండి కమలాలు, పాదాలు, అభయ హస్తం, ఒక జతగజ్జలపట్టాలు ఆలయ ధర్మకర్తల మండలి ద్వారా అర్చకులు అందజేశారు.

వావిలాల గోపాలకృష్ణయ్యకు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆంజనేయ పేటలోని సుందరయ్య భవనంలో వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదపారుపూడి మండలం డిప్యూటీ ఎండిఓ వంగా శ్రీనివాస్ విశిష్ట అతిథిగా సిపిఎం నాయకులు ఆర్.సి.పి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యుడుగా ప్రజా సమస్యల పరిష్కారానికి అహోరాత్రులు శ్రమించిన నిజమైన ప్రజా నేత వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయుడు కావూరి శ్రీధర్‌కు వావిలాల గోపాలకృష్ణయ్య స్ఫూర్తి సాహితీ పురస్కారం 2025ను అందజేశారు. తెలుగు భాషా వికాస సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్, సభ్యులు అవిర్నేని వెంకటేశ్వ రరావు, చోడవరపు రూపా, లంకా సురేంద్ర, పివిఎన్‌వి రాజకుమారి పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో కృష్ణ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పిల్లలకు వాలీబాల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, డాన్స్ పాటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కృష్ణ చిల్డ్రన్ క్లబ్ కన్వీనర్ కీర్తి, ట్యూషన్ టీచర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దసరా సెలవులలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2,వ తేదీ వరకు దసరా ఉత్సవాలు సందర్భంగా సెలవు ప్రకటించారని, కానీ ప్రభుత్వ ఆదేశాలను విద్యాశాఖ ఆదేశాలను కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పెడ చెవిన పెట్టి ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నా యన్నారు. ఎక్కడైతే ప్రత్యేక తరగతులు పేరుతో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర జిల్లా కమిటీ సభ్యులు బషీమ్,జైకర్, మండల కార్యదర్శి ప్రదీప్ తదితరులు ఉన్నారు .

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : సమాజంలో పేద వద్దుల సంక్షేమ కోసం మానవత సేవ సంస్థ కృషి చేస్తోందని పామర్రు మానవత అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు పేర్కొన్నారు. పామర్రు లోని రామాంజ నేయ కాలనీలో 15 మంది వృద్ధులకు మానవత జీవిత కాల సభ్యులు అల్లాడ సోమశేఖర్ తన తండ్రి అల్లాడ సీతా రామయ్య జ్ఞాపకార్థం వస్త్రాలు పంపిణీ చేశారు. మానవత ప్రతినిధులు సీతాల ప్రసాద్, పిఎంఎస్. ప్రసాద్, సోమవరపు రామారావు,కేసాని రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావును పరామర్శించిన విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన న్యాయ వాది కోలా సుబ్బారావును ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాస రావు పరామర్శించారు. న్యాయ వాది సుబ్బారావు గుండెకు సంబం ధించిన శస్త్ర చికిత్స చేయించు కున్నారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ అవనిగడ్డ లోని సుబ్బారావు ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది సుబ్బారావు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె మునెయ్య, బర్మా బుజ్జి పాల్గొన్నారు

సుబ్బారావును పరామర్శిస్తున్న శ్రీనివాస్

చెత్త డంప్ చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు : ఉప్పలూరు, కేసరపల్లి గ్రామాల సరిహద్దుల్లో చెత్తాచెదారాలను వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం తిరుగు ప్రయాణంలో మచిలీపట్నం వస్తూ కేసరపల్లి కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామ సరిహద్దుల్లోని బుడమేరు వాగు ప్రవాహం సమీపంలో చెత్తాచెదారాలతో వున్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. దాని వివరాలు కలెక్టర్ అడుగగా కొందరు గుర్తు తెలియని వారు ఎవరూ లేని సమయంలో చెత్తాచెదారాలను తీసుకుని వచ్చి అక్కడ పడవేసి వెళతున్నారని గ్రామపంచాయతీ అధికారులు చెప్పగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఆ ప్రాంతంలో గట్టి నిఘా ఉంచి చెత్తాచెదారాలు ఎవరు వేస్తున్నారు గమనించాలని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీలో కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదు పాల్గొన్నారు.

పని గంటలు పెంచడంపై నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీనివాస సెంటర్ వద్ద పని గంటల పని విధానానికి వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గతంలో కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం10 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, సాహితీ స్రవంతి పట్టణ కార్యదర్శి లంకా సురేంద్ర, యేషయ్య, ఆలూరి విజయకుమార్ పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణ పరిధిలోని 11వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ ఏ విజయప్లోరెన్స్ మాట్లా డుతూ 3 సంవత్సరాల్లోపు పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల ఏ విధంగా కేర్ తీసుకోవాలో వారి ఆహారం ఎక్కువ పోషకాలు అందించాలో వివరించారు. అలాగే 6 సంవత్సరాల పిల్లలలో ఐక్యూ లెవెల్స్ బాగా అభివృద్ధి చెంది ఉంటుందన్నారు. మనం ఏది నేర్పిస్తే వాళ్ళు అదే నేర్చుకుంటారు కాబట్టి ఆరు సంవత్సరాల పిల్లలకు తొలి గురువులు తల్లిదండ్రులే అన్నారు. 11వ వార్డు ఇన్చార్జి ఎస్‌డి జబిన్, మౌలాలి, అంగన్వాడి కార్యకర్తలు, ఎల్ ఆర్ రాజేశ్వరి, అర్హతున్నిస పాల్గొన్నారు.

కొండలమ్మ నవరాత్రులు ప్రారంభం

- తొలిసారిగా పాలకవర్గంతో నిర్వహణ
- కృష్ణాజిల్లాలో అత్యధిక ఆదాయం కలిగిన ఆలయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేమవరం శ్రీ కొండలమ్మ కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా నూతన పాలకవర్గంతో నవరాత్రులను నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయానికి ప్రతి ఆదివారం కృష్ణాజిల్లా నుంచే గాక ఇరు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి మొక్కుబడులు చెల్లిస్తున్నారు. వారానికి 25 నుంచి 30వేల మంది భక్తులు తల్లిని దర్శించుకుంటున్నారు. గురువారం కూడా అమ్మవారికి భక్తుల తాకిడి ఉంటుంది. అమ్మవారు కొలువైన ప్రాంతం ఎంఎన్‌కే ప్రధాన రహదారి కావటంతో ఎవరు రోడ్డు వెంబడి వెళ్లినా ఆమె దర్శనం కొరకు నిలుస్తున్నారు. వాహనాల్లోనే గాక నడిచి వెళ్లినా రాకపోకల్లో గుడి వద్ద ఆగి... అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మనసులో మాట అనుకున్నంతనే అవి తీరుస్తున్న అమ్మవారి ఆలయానికి భక్తుల తాకిడి నానాటికీ పెరిగిపోతుంది. సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు, రైతులు ఒక్క రంగమే కాదు అన్ని రంగాలకు చెందిన వారి నుంచి పూజలందుకుంటున్నారు. మొక్కుకున్న మొక్కుబడులను చెల్లించేందుకు భక్తులు పాల పొంగళ్లను పొంగించి తల్లికి సమర్పిస్తారు. కృష్ణాజిల్లాలోనే శక్తి ఆలయాల్లో దేవాదాయ లెక్కల ప్రకారం ఆదాయంలో ప్రముఖ స్థానంగా ఈ ఆలయం నమోదు కాబడింది. 2005లో ఈ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. భక్తుల నుంచి ఏడాదికి దాదాపు రూ. 2కోట్లు కానుకల రూపంలో ఆదాయం వస్తుంది.

శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్నశ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, జంగమోహనరావు కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దర్శనం చేసుకున్నా నాయకులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే.మోహన్, ధర్మకర్తల మండల సభ్యులు పుష్పమాల కత్తెరను చేసి అమ్మవారి శాశ్వతములతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు...
ఆకుల కొండలరావు, ఆలయ ఈఓ

తల్లి సన్నిధిలో ఏటా దసరా నవరాత్రి మహోత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తున్నాం. దుర్గాష్టమి రోజున కనకడప్పుల వాయిద్యాలు, బాణాసంచా, చిత్ర విచిత్ర వేషధారణలతో చుట్టుపక్కలున్న గ్రామాల్లో అమ్మవారి భారీ ఊరేగింపు కొనసాగుతుంది. వేలాది మంది భక్తులకు అన్నసమారాధన ఆ రోజు ఉంటుంది.

కొండలమ్మకు సేవ అనేది నా పూర్వ జన్మ సుకృతం
ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్), దేవస్థాన చైర్మన్

కొండలమ్మ చైర్మన్‌గా దసరా నవరాత్రుల్లో సేవ చేసుకునే భాగ్యం లభించటం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా. ఏటా దసరా నవరాత్రుల్లో జిల్లా నలుమూలల నుంచే గాక ఇతర రాష్ట్రాల నుంచి విచ్చేసే భక్తుల ఉల్లాసం కొరకు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయి.

పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలి

విజయవాడలో...

ఇబ్రహీంపట్నంలో...

మైలవరంలో...

ప్రజాశక్తి-విజయవాడ: కూటమి ప్రభుత్వం 8 గంటల పనిని రద్దు చేసి 10, 13 గంటల పని, మహిళలకు 24 గంటలూ పని, ఓవర్ టైం పని 14 గంటలకు పెంచుతూ చేసిన సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో విజయవాడ బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రాణాలు తెగించి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని రద్దు చేసి 13 గంటల పని అమలుకు చట్టం తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. రాత్రి వేళల్లో మహిళలకు డ్యూటీలు వేయడం దారుణమన్నారు. కార్మికుల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వారికి వ్యతిరేకంగా పని చేయడం సరికాదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండస్ట్రీలలో, షాపులలో 13 గంటలు పని చేయాలని సిఫారసు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుప్రజ, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, నగర నాయకులు టి.ప్రవీణ్ ఎన్.నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, ఎం.సోమేశ్వరరావు, మురళీ, రమణ, పులి అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వై.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పారిశ్రామిక వాడలో హెచ్‌పి గ్యాస్ కంపెనీ వద్ద కాంట్రాక్టు వర్కర్స్, ముఠా వర్కర్స్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ పని గంటలు పెంచుతూ చేసిన చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాబు నాయక్, కె రమేష్, హరీష్, జాషువా, రామరాజు, గోపికృష్ణ, ఏలీయా రాజు, దుర్గారావు, సాంబయ్య పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పుష్పకుమారి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సిహెచ్ శారద, సరోజినీ, ఉష, పద్మ, అనిల్, శివకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుకిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ ప్రభు కిషోర్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లి హరిత, వరుణ్ మోటార్స్ సంయుక్తంగా పలు సేవా కార్యక్రమాలను బెంజ్‌సర్కిల్ సమీపంలోని వరుణ్ మోటార్స్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. కేన్సర్‌పై అవగాహనా సదస్సు, మొక్కల నాటడం, మొక్కలు పంపిణీ, అవయవదానంపై అవగాహనతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధులుగా కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్, డాక్టర్ బి.హరిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షుడు కొటా ఫణీంద్ర, కార్యదర్శి కాకాని శ్రీనివాస్, యోగా గురువు అంకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సోమోజు రామనాథం మాట్లాడుతూ 12వ పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి, మున్సిపల్ కార్మికులందరికీ పిఆర్‌సి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా, పార ఎలకమ్మ, బుజ్జి, బత్తుల వెంకటేశ్వర్లు, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

లారీడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-వీరులపాడు: రవాణా రంగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జుజ్జూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు బండారుపల్లి మహేష్ మాట్లాడుతూ లారీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పోలీసుల వేధింపులు అరికట్టాలని, ప్రమాదాలకు గురైన లారీ డ్రైవర్ కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, డ్రైవర్ లైసెన్స్ ఉన్న వారందరికీ రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి, షాబాషు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు పి.శ్రీహరి పీహెచ్డీ పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డెవలప్మెంట్ ఆఫ్ వేరియేషనల్ మోడ్ డి కంపోజిషన్ బేస్డ్ డీప్, ఆర్కిటెక్చర్ ఫర్ వెండ్ స్పీడ్ ప్రొడి క్షన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్డిని ప్రదానం చేశారన్నారు.

విజ్ఞాన్‌లో బతుకమ్మ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్కూల్లో సమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణి పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.కాంతారావు, ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, సంతోష్, దాసరి నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, జె.వెంకట్రావు పాల్గొన్నారు.

ఆరు లక్షల కార్ల విక్రయాలే లక్ష్యం

వరుణ్ గ్రూపు అధినేత ప్రభుకిషోర్



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరుణ్ గ్రూపు నుంచి ఆరు లక్షల కార్లు విక్రయించాలనే లక్ష్యంగా పెట్టుకుని ముందు సాగుతున్నాయని వరుణ్ గ్రూపు అధినేత ప్రభు కిషోర్ తెలిపారు. నగరంలోని కరెన్సీ నగర్ నోవాటెల్ హోటల్లో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, సీఎండి వరుణ్, వరుణ్ హాస్పిటల్స్ సీఈవో వర్ష విలేకరులతో మాట్లాడారు. 1995లో జెట్కో ట్రాక్టర్లు, ఎన్‌ఫీల్డ్ డిలర్స్ షిప్‌తో వ్యాపారాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం పద్మజ కమర్షియల్ సంస్థ ఏర్పాటు చేసి కార్లు డీలర్ షిప్, పద్మజ ఫైనాన్స్ సంస్థ ప్రారంభించామని చెప్పారు. 1982లో వైజాగ్‌లో వరుణ్ బజాజ్ సంస్థను ఏర్పాటు చేసి చేతక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేశామన్నారు. ప్రసుత్తం కేంద్రం ప్రభుత్వం జీఎస్టీ మినయింపు ఇవ్వడం వల్ల బైక్ ఉన్న వాళ్లు కార్లు కొనుగోలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నెలకు 4 లక్షలు, కార్లు నెలకి 6 లక్షలు విక్రేయాలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

రూ.2.50 లక్షల జరిమానా వసూలు

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ అధికారులు తనిఖీ చేసి అక్రమంగా విద్యుత్తును వినియోగించిన వారి నుంచి రెండు లక్షల 50 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు విజయ్ కుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వసంతరావు తెలిపారు. 45 టీములుగా ఏర్పడి 498 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్తును వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఐదో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ప్లాంట్ ఎకౌంట్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి ఐదో రోజుకు చేరుకున్నాయి. తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు భారత మజ్దూర్ సంఘం మద్దతు ప్రకటించి కార్యవర్గ సభ్యులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్రకుమార్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకునూరి రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ ప్రశాంతం

ప్రజాశక్తి-తిరువూరు: టేకులపల్లి సొసైటీలో ఆదివారం తలెత్తిన గందరగోళాన్ని దృష్టిలో పెట్టుకున్న అధికారులు సోమవారం వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన యూరియా పంపిణీ కార్యక్రమానికి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామాల వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా 555 యూరియా కట్టలను అందజేశారు. మండల వ్యవసాయ అధికారి పి.పద్మ, తిరువూరు సెక్టార్- 1 ఎస్ఐ సత్యనారాయణ, సొసైటీ కార్యదర్శి కె.సూర్యారావు, అర్ఐ ఎం.వెంకటేశ్వరరావులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

టైలర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

చందర్లపాడులో...

ప్రజాశక్తి-చందర్లపాడు: టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చందర్లపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ టైలర్స్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కుట్టు మిషన్లు కొనుగోలుకు రుణాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు మండల కన్వీనర్ ఈదర కమల, చందర్లపాడు మండల టైలర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ కరీం, యూనియన్ కార్యదర్శి సాధనాల రాము, షేక్ మస్తాన్ వలి, రహమతుల్లా జానయ్య, రామారావు, భాషా లాల్ సా తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా మాట్లాడుతూ టైలరింగ్ వృత్తినే జీవనోపాధిగా చేసుకుని పనుల్లేక ఇబ్బందులు పడుతున్న టైలర్లకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల, విద్యార్థుల యూనిఫారంలను స్థానిక టైలర్లతోనే కుట్టించాలని, టైలరింగ్ షాపులకు కరెంటు బిల్లుల్లో సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోటా రవికుమార్, సోమోజు రామనాథం, టైలర్లు షేక్ దాదాసాహెబ్, టి వెంకటేశ్వర్లు, జల్లా రవి, జిల్లా ఆంజనేయులు, పార్వతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గోడాడీ తన కొత్త ఏఐ ఆధారిత వెబ్‌సైట్ బిల్డర్ గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్‌ను విడుదల చేసిందని నిర్వాహకులు కె.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న వ్యాపార యజమానులు ఏఐ సాధనాలను ఉపయోగించడం ద్వారా వారానికి 15 గంటలు ఆదా చేస్తున్నారని అన్నారు. ఇది వారి వెబ్‌సైట్ నిర్మాణ అవసరాలకు ఎయిరో సైట్ డిజైనర్‌ను ఒక గొప్ప సాధనంగా చేస్తుందని తెలిపారు. వర్డ్‌ప్రెస్ సైట్‌ను వేగంగా లైవ్‌లోకి తీసుకురావడానికి, కోడ్ రాయడం, టెంప్లేట్‌లతో గడపడం ఒక పాత పద్ధతి అని గోడాడీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ సెర్గెజ్ అన్నారు.

చిట్టినగర్‌లో మహాలక్ష్మి అలంకారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దసరా సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాన్ని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలను పురస్కరించుకుని దేవస్థానంలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు పొట్నూరి రాజా, శీరం వెంకటరావు, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్లా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రజకుల బజారులో దేవి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా అమ్మవారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండపల్లిబాబు, వార్డు మెండర్ ఉయ్యూరు రామ్మోహన్‌రెడ్డి, లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రెవెన్యూ కార్యాలయ భవనం

- ఏడేళ్లుగా ఆగిపోయిన నిర్మాణం
- ఎండకు ఎండి, వానకు తడిసి శిథిలమవుతున్న భవనం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం రెవెన్యూ కార్యాలయం 28 గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తోంది. అలాంటి ఈ కార్యాలయంలో కొత్త భవన నిర్మాణ పనులు ఆగిపోయి ఏడేళ్లు అయ్యింది. స్లాబులో దశలోని పనులు ఆగిపోవడంతో ఎండకు ఎండి.. వానకు తడిచి భవనం దెబ్బతింటోంది. అందుబాటులోకి రాకుండానే శిథిలమై పోతుందేమో అంటున్నారు గ్రామస్తులు. అభివద్ధికి పెద్దపీటవేస్తామని చెబుతున్న ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గుమ్మం దాటడం లేదనడానికి.. సగంలో ఆగిపోయిన ఈ రెవెన్యూ కార్యాలయ భవనం నిలువెత్తు సాక్ష్యం.

వందేళ్ళ పైబడిన చరిత్ర..

గన్నవరం రెవెన్యూ కార్యాలయానికి వందేళ్ల పైబడి చరిత్ర ఉంది. 1821లో బ్రిటిష్ ప్రభుత్వం ఈ కార్యాలయాన్ని నిర్మించింది. పెద్ద రాతి రాళ్లను చిక్కి గానుగ సున్నంతో 20 అడుగుల ఎత్తున నిర్మించారు గోడలు. ఎమ్మార్వో ఛాంబర్ తో పాటు మిగిలిన సిబ్బందికి అవసరమయ్యే విధంగా ఎల్ ఆకారంలో దీన్ని నిర్మించారు. రెవెన్యూ రికార్డులు దాయడానికి పెద్ద హాల్ సదుపాయం కల్పించారు. రాతి గోడలు బాగానే ఉన్నా.. పైన వేసిన పెంకులు పగిలిపోవడం వానలకు నీరుకారి క్రమంగా దాని కింద ఉన్న చెక్కలు కుళ్ళిపోయి విరిగిపోయాయి. గడచిన పదేళ్లలో పైన పెంకులు మొత్తం దెబ్బతినడం వల్ల వాన పడితే కార్యాలయం మొత్తం తడిచిపోయి చెరువులా మారిపోయింది. సిబ్బంది పనిచేయడం కష్టంగా మారింది. ఈ క్రమంలో అప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కొత్త భవనానికి రూ. 90 లక్షల నిధులు మంజూరు చేయించారు.

2018 లో కొత్త భవనం పనులు ప్రారంభం

రెవెన్యూ కార్యాలయ ఆవరణలో పాత భవనానికి ముందు ఖాళీగా ఉన్న స్థలంలో కొత్త భవన నిర్మాణానికి 2018 ఆగస్టులో శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం రూ. 90 లక్షల రూపాయల నిధులు కేటాయించింది. నిర్మాణ పనులకు సబ్ కాంట్రాక్టు పొందిన సత్యబాబు ఏడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన నాలుగు వేల ఎస్ ఎఫ్ టి లో పనులు చేయించి రెండు స్లాబులు పూర్తి చేశారు. చేసిన 60 శాతం పనులకు 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ కు పార్ట్ బిల్లుగా 15 లక్షలు ఇచ్చింది. రూ. 35 లక్షలు పెండింగ్లో పెట్టింది. ఆ వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆపేశారు. తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాత భవన నిర్మాణాలన్నీ ఆపివేయాలని ఆదేశించింది. అక్కడ నుంచి ఐదేళ్లపాటు భవన నిర్మాణం ఆగింది. అసంపూర్తిగా పనులు ఆగిపోవడం వల్ల ఎండకు ఎండి.. వానకు తడవడం, చుట్టూ ఉన్న చెట్ల ఆకులన్నీ స్లాబు పైన పడిపోయి నీరు నిలిచి పోవడం, రావి చెట్లు మొలవడం వంటివి జరిగాయి.

ఆగిపోయిన రెవెన్యూ కార్యాలయ భవన సముదాయం

పెంకులు పోయి రేకులు వచ్చే...

కొత్త భవనం పనులు సగంలోని ఆగిపోవడంతో అధికారులు చేసేది లేక పాత భవనంలోని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. నలుగురు ఎమ్మార్వోలు వచ్చారు వెళ్లిపోయారు. వర్షం పడితే మొత్తం కారిపోతుండటంతో ఇప్పుడున్న తహసిల్దార్ కట్టా వెంకట శివయ్య స్పందించారు. హెచ్ సి ఎల్ కంపెనీ సహకారంతో 5 లక్షలు ఖర్చుపెట్టి పాత పెంకులు తీసేసి కొత్తగా పిఎంజి రేకులు వేయించారు. ఎమ్మార్వో కార్యాలయ గదికి నూతన హంగులు చేశారు. పైనుంచి వాన పడే పరిస్థితి లేకపోయినా రోడ్డుపై నీరంతా కార్యాలయం లోపలికి వచ్చేస్తోందని చెబుతున్నారు. కొత్త భవనం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే రెవెన్యూ అధికారులు, సిబ్బంది తోపాటు ప్రజల సమస్యలు తీరతాయని అంటున్నారు.

ఎమ్మెల్యే స్పందించాలి...

సగంలో నిలిచిపోయిన రెవెన్యూ కార్యాలయ నిర్మాణ పనులు పూర్తి చేయించడానికి ఎమ్మెల్యే యార్లగడ్డ స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డు విస్తరణ పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే, నడిబొడ్డున ఉన్న రెవెన్యూ కార్యాలయం వైపు చూడాలని అంటున్నారు.

శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : దళితుల శ్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని కోరుతూ దళిత నాయకులు సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం ఎదురుగా దళిత సమాధుల సాధన కమిటి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాధన కమిటి, దళిత నాయకులు కంచర్ల సుధాకర్ మాట్లాడుతూ దళితులకు స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందన్నారు. అనంతరం ఆర్‌డివో కార్యాలయం ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. పాస్టర్ జడ జానన్న, కొదమల గంగాధరరావు, వేశపోగు యేసయ్య, వేమూరి సుజాత, ప్రశాంత్, మామిళ్ళ ఏలిషా, మణిక్యాలరావు, సుందరయ్య పాల్గొన్నారు.

రియల్, ఐటి అభివృద్ధితోనే పురోభివృద్ధి : నర్రా

ప్రజాశక్తి.-గన్నవరం : రాష్ట్ర రాజధాని అమరావతి దేశంలోనే అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటిగా పేరు సంపాదించుకుందని ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నర్రా నారాయణ చెప్పారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధాని అభివద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సైతం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో నూతన రాజధాని నిర్మాణం శరవేగంగా ముందుకు కొనసాగుతోందని చెప్పారు. అమరావతి రాజధాని ఏర్పాటులో విజయవాడ, గుంటూరు నగరాలు అభివృద్ధి అత్యంత కీలకమైనదన్నారు. ఈ రెండు జంట నగరాలు అబివృవద్ధితోనే అమరావతి అభివద్ధి చేయడంలో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అదేవిధంగా గన్నవరం కూడా రియల్ ఎస్టేట్ రంగంలో స్పీడుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

వెంట్రప్రగడ స్టేషన్‌లో రైలు ఆపాలని వినతి

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : మండలంలోని వెంట్రప్రగడ రైల్వే స్టేషన్‌లో గుంటూరు నుండి నరసాపూర్ వెళ్ళు రైలు ఆపుదల చేసేందుకు సహకరించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిని మండలంలోని వింజనంపాడు గ్రామస్తులు విజయవాడలో ప్రత్యక్షంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు పెద్దిబోయిన వెంకటేశ్వరరావు (బాబ్జి), డొక్కు సాంబశివరావు, కంకిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వడ్డీ జీవ, జనసేన పార్టీ విజయవాడ నాయకులు చొప్పవరపు రాంబాబు పాల్గొన్నారు.

కృష్ణ ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పామర్రు: విజయవాడలోని మాచవరంలోని దశ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు సోడిశెట్టి కృష్ణ ప్రసాద్‌కు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం అభినందన సభలో అయన్ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని గురువింద పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం కిషోర బాలబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. స్వస్థ నారి స్వసక్తి పరివార్ ప్రోగ్రాంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి ఉదయ భాస్కర్ పర్యవేక్షణలో డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో గ్రామంలోని 85 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ పరీక్షలు, టీబీ పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సూపర్వైజర్ ఎమ్.రోహిణి, ఏఎన్ఎంలు డి నాగరాణి, కే ఇందిరా దేవి, సిహెచ్ శైలజ, ఎం ఎల్ హెచ్ పి రత్నశ్రీ,ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని వీరంకులాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సైరా కార్టూన్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని అలినాకిపాలెంలో స్వస్తినారి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఎం ఝాన్సీ, సర్పంచ్ మీర్జా జానాబ్ సుల్తానా బేగం, కృష్ణమోహన్, స్థానిక ఏఎన్ఎం విన్నకోట వసంత పాల్గొన్నారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి, మండల వెంకటకృష్ణా రావుకు అవనిగడ్డ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సోమవారం వంతెన సెంటర్‌లో ఉన్న వెంకట కృష్ణారావు విగ్రహానికి ఆ సంఘం నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. వెంకటకష్ణారావు శతజయంతి కమిటీ గాంధీ క్షేత్రం కష్ణారావు అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు వెంకటేశ్వరరావు, టిడిపి నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఘంటసాల రాజమో హన్రావు, వాసవి అమ్మవారి ఆలయ నిర్మాణ అధ్యక్షులు అద్దెపల్లి నాంచారయ్య, ప్రధాన కార్యదర్శి వేముల నాంచారయ్య, కోశాధికారి నంబూరి సుబ్ర హ్మణ్యం, కూరపాటి వేణుగోపాలరావు పాల్గొన్నారు

ఎఎఎన్‌ఎమ్ అండ్ వివిఆర్‌ఎస్‌ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆంధ్ర లయోల కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, విజయవాడ వారు ఈ నెల 20 తేదీన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ 2025 ను ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థులకు కలిపి నిర్వహించారు. ఈ ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు ఏ.ఏ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతి అంశంలో పాల్గొని ప్రథమ, ద్వితీయ మరియు తతీయ బహుమతులు సాధించారు. ఇందులో భాగంగా పేపర్ ప్రజెంటేషన్ లో మెకానికల్ విద్యార్థులైనా బి.ఆర్.వల్లభ రెడ్డి, వి.రుత్విక్ లకు మొదటి బహుమతి, ఈ.సి.ఈ, సి.ఐ.ఓ.టి విద్యార్థులైనా ఐ.శివ కిషోర్, టి.ఎస్.ఎస్.సాయిలకు తతీయ బహుమతులు లభించాయి. పోస్టర్ ప్రజెంటేషన్ లో మెకానికల్ విద్యార్థులు కె.కె.ఈశ్వర్, ఎన్.హిమ వరుణ్ లకు ప్రథమ, పి.పి.శ్రీధర్, జి.అభిరాం లకు ద్వితీయ, బి.నాగ గౌతమ్, సి.హెచ్.కుమార్ సాయి లకు తతీయ, కంప్యూటర్ విద్యార్థులు ఎ.హేమ ప్రియ, సి.హెచ్.నేహా జాలాని లకు ద్వితీయ బహుమతులు లభించాయి. టెక్నికల్ క్విజ్ లో మెకానికల్ విద్యార్థులు బి.ఆర్.వల్లభ రెడ్డి, వి.రుత్విక్ లకు ప్రథమ, ఎ.ఎన్.భరత్, సి.హెచ్.రాజేష్ లకు తతీయ బహుమతులు లభించాయి. ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, చైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు వల్లూరుపల్లి, సెక్రటరీ, కరస్పాండెంట్ సత్యనారాయణరావు, కో సెక్రెటరీ, కరస్పాండెంట్ రామకష్ణ అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

మెడివ్యాలీ ఆసుపత్రి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్) : గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ పెట్టీ ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న మెడివ్యాలీ నిర్వాహకులు పంచకర్ల కుటుంబీకులు అభినందనీయులని లాండ్ లార్డ్, సీనియర్ లయన్స్ నాయకులు నండూరి సత్య వేంకటేశ్వరశర్మ అన్నారు. సోమవారం శేరినరసన్నపాలెంలో ఇటీవల ప్రారంభించిన మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పిజియో థెరపీ వింగ్‌ను సత్య వేంకటేశ్వర శర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కట్టడం ద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందన్నారు. స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ పిజీయో థెరపీ హాస్పటల్లోనే కాకుండా పేషెంట్ దగ్గరకు వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా మెడివ్యాలీ మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ ఆఫ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ పంచకర్ల చక్రవర్తిని అభినందించారు. మెడి వ్యాలీ డైరెక్టర్ డాక్టర్ సుధా , లయన్స్ క్లబ్ ఆఫ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ మరీదు మాధవీ లత, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, మోదుగు భాను సుందర కుమార్, యలమంచిలి శ్రీ రామ చంద్ర మూర్తి, తవ్వా రాంబా బు, అడపా దేవుల బాబు, లయన్స్ నాయకులు చల సాని వేంకటేశ్వరరావు, కళ్లేపల్లి నారాయణరావు, కల పాల రంగారావు, అక్కినేని రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

వరి పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులు డ్రోన్ వ్యవసాయం చేయాలని కృషి విజ్ఞాన శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ సుధా రాణి అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలం లోని పలు ప్రాంతా ల్లో వరి పంటలను పరిశీలించారు. అనంతరం పమిడిముక్కల రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ వరిలో ఆకుముడత తెగులు రాకుండా ముందును వాడాలని సూచించారు. అధిక మోతాదులలో యూరియా వాడరాదన్నారు. అనంతరం రైతులకు పంట సాగులో మెలకువలను తెలియజేశారు. రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుకె డిప్యూటీ హైకమిషనర్‌కు స్వాగతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పున్నమి ఘాట్‌లో జరిగిన విజయవాడ

ఉత్సవ్ 2025 ప్రారంభోత్సవ వేడుక ల్లో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్‌లో కలిశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు అరసవిల్లి అరవింద్ స్వాగతం పలికారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని అక్కపాలెం, రోలుపడి, సూరవ రం గ్రామాల్లో సోమవారం జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక కార్యక్రమంలో భాగంగా పశువు లకు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి నిరోధానికి పశువులకు తప్పక ఈ టీకాలు వేయించాలని ప్రత్యేకాధికారిణి తనూజ కోరారు. పశు వైద్యాధికారులు అభిలాష్, శ్వేత, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటి గోడ కూలి నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పట్టణంలోని శాంతి నగర్‌లో సోమవారం తెల్లవారు జామున ఇంటి గోడ కూలిన సంఘటనలో నలుగురికి తీవ్ర

గాయాలయ్యాయి. 7వ వార్డు పరిధిలోని నర్సరీ రోడ్డులోని ఒక పూరింటి లో ముసలం పుల్లయ్య కుటుంబంతో కలిసి అద్దె కు ఉంటున్నాడు. ఆయన ప్రతి రోజు సైకిల్ పై దుప్పట్ల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి ఇంటి గోడ నాని సోమవా రం తెలవారు జమునా కుప్పకూలి గాఢ నిద్రలో ఉన్న పుల్లయ్య, భార్య నాగమణి, కొడుకు, కుమార్తెలపై పడటంతో వారికి తీవ్ర గాయాల య్యాయి. చుట్టుపక్కల వారు గమనించి 108 వాహనంలో వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న కూతురు తలకు బలమైన గాయమవ్వడంతో మంగళగిరిలోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుల్లయ్య కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు తెదేపా నేతలు తాళ్ళూరి రామారావు, పర్వతం శ్రీనివా సరావు, పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఏం.తిరుపతిరావు, ప్రియానంద్ కుమార్ తదితరులు పరామర్శించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-విసన్నపేట:

ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రైవేటు కాలేజీ యాజమాన్యం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు మద్దతుగా సోమవారం విస్సన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, రాము, రైతు సంఘం నాయకులు గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి

స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి. 94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.